

స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణ నా వల్లే ఆగింది



- నేను ఆమోదముద్ర వేయలేదు కాబట్టే కేంద్రం వెనకడుగు వేసింది
- గాజువాకలో అడ్డగోలుగా ముఖ్యమంత్రి అబద్ధాలు
- మూడేళ్ల క్రితం ప్రైవేటీకరణ ప్రకటన
- నాటి నుంచి నేటి వరకూ అటువైపు కన్నెత్తి చూడని సీఎం
- ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రెండు వారాల క్రితం కార్మిక సంఘ నాయకులకు అపాయింట్‌మెంట్
- వారు ప్రస్తావించిన ఏ సమస్య పరిష్కారానికీ హామీ ఇవ్వని వైనం
- పైగా నష్టాల్లో ఉందా అంటూ ఆశ్చర్యం...
- గంగవరం పోర్టులో సమ్మె కారణంగా ప్రస్తుతం ఉక్కుకు ముడి పదార్థాలు అందని పరిస్థితి
- పడిపోయిన ఉత్పత్తి...పెరుగుతున్న నష్టాలు
- అయినా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): గాజువాక సభలో సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలను బ్లాక్‌మెయిల్ చేసి ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేశారు. సభలో ఆయన మాట్లాడుతూ "మీ జగన్ ఆమోదముద్ర లేదు కాబట్టే స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణపై కేంద్రం వెనుకడుగు వేసింది. ఐదు సంవత్సరాలుగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగలేదంటే దానికి కారణం. జగన్ అనే ముఖ్యమంత్రి ఒప్పుకోలేదు కాబట్టి. ఇకపై కూడా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేలా ఈ ఎన్నికల్లో గాజువాకలో కూటమి అభ్యర్థిని ఓడించి...నా తమ్ముడు అమర్‌ను గెలిపించి మొత్తం దేశానికి ఒక గట్టి మెసేజ్ పంపించాలని కోరుతున్నా." అంటూ చెప్పుకొచ్చారు. జగన్ ప్రసంగం గాజువాక ప్రజలను అవాక్కయ్యేలా చేసింది.

స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణపై కేంద్రం నిర్ణయం ప్రకటించిన తర్వాత కార్మిక సంఘాలు, ఉద్యోగులు గత మూడేళ్లుగా నిరసనలు, ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారు. సీఎం హోదాలో పలుమార్లు

... మిగతా 6వ పేజీలో

జనం జంప్

గాజువాక సభలో జగన్ ప్రసంగిస్తుండగానే వెనుతిరిగిన వైనం

- ఆపడానికి నేతలు యత్నించినా ఆగని మహిళలు
- ఎందుకు వెళ్లిపోతున్నారని ప్రశ్నిస్తే... ఇచ్చిన రూ.300కు మధ్యాహ్నం రెండు నుంచి ఏడు గంటల వరకూ ఉండాలా అంటూ ఎదురుప్రశ్న
- డ్వాక్రాసంఘాలు/వలంటీర్ల ద్వారా సభకు జనం సమీకరణ
- గాజువాకతోపాటు పరవాడ నుంచి ఆటోల్లో తరలింపు
- సభకు వచ్చినవారి పేర్లు రాసుకుని, గ్రూపు ఫొటోలు
- సభ జరిగిన ప్రాంతంలో దుకాణాలు మూత
- గాజువాక సిట్టింగ్ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పేరు ప్రస్తావించని జగన్



సీఎం ప్రసంగించే సమయంలో వెళ్లిపోతున్న మహిళలు

విశాఖపట్నం/గాజువాక/ఉక్కు టౌన్‌షిప్, మే 7 (ఆంధ్రజోతి): గాజువాకలో మంగళవారం ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారసభలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రసంగిస్తుండగానే జనం వెనుతిరిగిపోవడం వైసీపీ నేతలను విస్మయానికి గురిచేసింది. సాయంత్రం ఐదు గంటలకు సభ ప్రారంభమవుతుందని అధికారికంగా ప్రకటించినప్పటికీ స్థానిక నేతలు అత్యుత్సాహంతో మధ్యాహ్నం మూడు గంటలకని చెప్పి రెండు గంటల నుంచే గాజువాకతోపాటు పరవాడ వంటి ప్రాంతాల నుంచి మహిళలను ఆటోల్లో తరలించారు. సాయంత్రం ఆరు గంటలకు సీఎం వచ్చి, ప్రసంగం మొదలెట్టారు.



సభకు వచ్చిన మహిళల పేర్లు రాసుకుంటున్న దృశ్యం

అప్పటికే నీరసించిపోయిన మహిళలు సీఎం ప్రసంగాన్ని వినే ఓపిక లేకపోవడంతో వెనుతిరిగిపోవడం ప్రారంభించారు. మహిళలంతా ఒకేసారి వెళ్లిపోతుండడంతో వేదిక పై నుంచి నేతలు వారిని ఆపాలంటూ కిందనున్న వారికి సంజ్ఞలు చేశారు. వారంతా వెనుతిరిగిపోతున్నవారిని ఆపేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది. సీఎం జగన్ పాతచింతకాయ పచ్చడి మాదిరిగా గత రెండు రోజులుగా చెబుతున్న మాటలు, చేస్తున్న విమర్శలనే తిరిగి వల్లె వేస్తుండడంతో సభకు హాజరైన పురుషులు కూడా వెనుతిరిగారు. ఇరుకుగా ఉండే పాతగాజువాక జంక్షన్ నుంచి వంటిల్లు జంక్షన్ మధ్య రోడ్డులో సభను పెట్టడంతో ఆ మార్గంలోని దుకాణాలను పోలీసులు ముందుగానే మూసివేయించారు.

సభకు మహిళలను తీసుకొచ్చే బాధ్యతను డ్వాక్రా సంఘాల అధ్యక్షులకు, గతంలో వలంటీర్లుగా పనిచేసి మానేసినవారికి అప్పగించారు. వారంతా తమకు ఇచ్చిన టార్గెట్ మేరకు మహిళలను నేతలు సమకూర్చిన ఆటోల్లోనే సభావేదిక వద్దకు తరలించారు. అక్కడ వారందరి పేర్లను నమోదుచేసుకుని, గ్రూపు ఫొటో తీసి తమకు

... మిగతా 6వ పేజీలో

విదేశీ విద్య... మిథ్య!



- పథకానికి జగన్ ఎగనామం
- వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడేళ్లు నిలిపివేత
- తీవ్ర విమర్శల నేపథ్యంలో అమలు
- కొర్రీలు, నిబంధనలతో అనర్హులైన విద్యార్థులు
- రెండేళ్లలో 29 మందికి మాత్రమే అవకాశం
- టీడీపీ హయాంలో జిల్లాలో 238 మందికి ఆర్థిక సాయం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విదేశీ విద్యకు జగన్ ఎగనామం పెట్టారు. అధికారంలోకి వచ్చిన తరువాత మూడేళ్లపాటు పథకాన్ని పూర్తిగా నిలిపివేశారు. ఆ తరువాత పెద్దఎత్తున విమర్శలు రావడంతో అమలుకు సిద్ధమయ్యారు. అయితే అనేక కొర్రీలు పెట్టడంతో జిల్లావ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు పథకానికి దూరమయ్యారు. లబ్ధిదారుల సంఖ్యను కుదించేందుకే ముఖ్యమంత్రి జగన్ అడ్డగోలు నిబంధనలు పెట్టారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలన్న కోరిక ఉన్న నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయాన్ని అందించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం పథకాన్ని రూపొందించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు ఆర్థిక సహాయాన్ని పొంది అనేక దేశాలకు వెళ్లారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఈ పథకాన్ని పూర్తిగా నిలిపివేసింది. దీంతో విదేశాల్లో చదివే అవకాశాన్ని విద్యార్థులు కోల్పోయారు. ప్రతిపక్షాలు, విద్యార్థుల నుంచి విమర్శలు రేగడం, ఈ విషయం ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో అధికార పార్టీ అప్రమత్తమైంది. 2022-23 విద్యా సంవత్సరం నుంచి పథకాన్ని అమలు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు దరఖాస్తులను స్వీకరించింది.

కొర్రీల మీద కొర్రీలు

దరఖాస్తు చేసేందుకు వెళితేగానీ విద్యార్థులకు ప్రభుత్వ ఆలోచన బోధపడలేదు. పథకాన్ని ప్రారంభించినా విద్యార్థుల సంఖ్య పెరగకుండా అడ్డగోలు నిబంధనలు అమలుచేసింది. దీంతో అన్నిరకాల అర్హతలు ఉండీ పథకానికి అనర్హులుగా మారిపోయామన్న ఆవేదన వారిలో కనిపించింది. ఈ పథకంలో భాగంగా సాయాన్ని పొందాలనుకునే విద్యార్థులకు 2022-23 విద్యా సంవత్సరంలో క్యూఎస్ ర్యాకింగ్స్‌లో 100లోపు ఉన్న యూనివర్సిటీల్లో సీటు రావాలని ప్రభుత్వం నిబంధన పెట్టింది. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి లబ్ధి పొందాలంటే 50లోపు ర్యాంకు కలిగిన యూనివర్సిటీలో సీటు రావాలని ప్రకటించింది. ఈ నిబంధనతోనే ఎంతోమంది విద్యార్థులు పథకానికి దూరమయ్యారు.

టీడీపీ హయాంలో ఎంతో మేలు

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 200లోపు ర్యాంకు కలిగిన విశ్వవిద్యాలయాల్లో సీటు లభించిన ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఏ సబ్జక్టులో అయినా


... మిగతా 6వ పేజీలో

నారా లోకేశ్‌కు ఘన స్వాగతం



విజయనగరం జిల్లా పర్యటన నిమిత్తం మంగళవారం ఇక్కడకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. మధ్యహ్నం రెండు గంటలకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్న లోకేశ్‌కు ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే గణబాబు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, పార్టీ నేతలు కోరాడ రాజబాబు, గంటా రవితేజ, సీతంరాజు సుధాకర్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో విజయనగరం బయలుదేరి వెళ్లారు. -గోపాలపట్నం

చంద్రబాబు రోడ్‌షో రేపు



- జగదాంబ జంక్షన్ నుంచి పూర్ణామార్కెట్, డాబాగార్డెన్స్ మీదుగా సీతంపేట వరకూ...
- అక్కడ రాత్రి 7.30 గంటలకు సభ
- సీతంపేటలో బహిరంగ సభ

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ఈనెల తొమ్మిదో తేదీ సాయంత్రం నగరంలోని దక్షిణ, ఉత్తర నియోజక వర్గాల్లో రోడ్‌షో నిర్వహిస్తారని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జీ తెలిపారు. గురువారం సాయంత్రం 4.30 గంటలకు జగదాంబ జంక్షన్‌లో రోడ్‌షో మొదలవుతుందని, అక్కడ నుంచి పూర్ణామార్కెట్, దుర్గాలమ్మ గుడి జంక్షన్, సరస్వతి పార్కు, డాబాగార్డెన్స్, అంబేడ్కర్ సర్కిల్ మీదుగా సీతంపేట వరకు కొనసాగుతుందన్నారు. సీతంపేటలో రాత్రి 7.30 గంటలకు బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడతారన్నారు. కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు రోడ్ షోను, సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈదురుగాలులతో వర్షం



- చల్లబడిన వాతావరణం

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): విదర్భ నుంచి తెలంగాణ, కర్ణాటక మీదుగా తమిళనాడు, ఒడిశా నుంచి ఛత్తీస్‌గఢ్ మీదుగా రాజస్థాన్ వరకు వేర్వేరుగా ఉపరితల ద్రోణులు విస్తరించాయి. వీటి ప్రభావంతో మంగళవారం తెల్లవారుజాము నుంచి నగరంపై మేఘాలు కమ్మేశాయి. పిడుగులు, ఈదురుగాలులతో కొద్దిసేపు వర్షం కురిసింది. నగరం, పరిసరాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం పడింది. ఈదురుగాలులకు అక్కడక్కడా చెట్లు నేలకొరిగాయి. వర్షంతో నగరంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. కొద్దిరోజులుగా వేసవి తీవ్రత, వేడిగాలులతో అల్లాడిన నగర వాసులు ఊపిరిపీల్చుకున్నారు. బుధవారం కూడా అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

కొనసాగిన ఉద్యోగుల ఓటింగ్

- గడువు మరొక రోజు పొడిగింపు...రేపటి వరకూ అవకాశం



ఏయూ స్కూలులో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు క్యూలో ఉద్యోగులు

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మూడో రోజైన మంగళవారం కూడా కొనసాగింది. ఓటింగ్‌కు పెద్దఎత్తున ఉద్యోగులు, పోలీసులు తరలివచ్చారు. మూడో రోజు జిల్లాలో పనిచేస్తూ ఇక్కడే ఓటు ఉన్న 3,567 మంది ఉద్యోగులు, ఇక్కడ పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న 1,148 మంది తమ ఓటు వినియోగించుకున్నారు. మూడు రోజుల్లో కలిపి జిల్లాలో ఓటు ఉన్న ఉద్యోగులు 12,541 మంది, ఇక్కడ పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓట్లు కలిగినవారు 4,192 మంది ఓటు వేశారు. కాగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు తొలుత బుధవారం చివరి రోజుగా ప్రకటించారు. అయితే చాలామంది ఉద్యోగులకు గడచిన రెండు రోజుల్లో ఫారం-12 జారీచేయడంతో వారందరూ ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. దీంతో ఓటింగ్‌కు గడువు ఈనెల తొమ్మిది వరకూ పెంచారు.



ప్రజాసేవే ప్రధాన వ్యాపకం

- తూర్పు నియోజకవర్గమే నా కుటుంబం
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
- తూర్పు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి

- వార్త III పేజీలో

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

చందనోత్సవం టికెట్ల మాయాజాలం

- కలెక్టర్ సిఫారసు చేస్తేనే రూ.1,500 టికెట్లు
- లేఖలు ఇచ్చిన వారికి ఇప్పటికీ అందని సమాచారం
- నేటితో టికెట్ల విక్రయం ముగింపు
- ఎవరి కోసం రిజర్వులో వేల టికెట్లు?
- మారని అధికారుల తీరు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి దర్శనం టికెట్లు అయినా దొరుకుతాయేమో గానీ సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం టికెట్లు మాత్రం దొరకడం లేదు. చందనోత్సవం రోజున రూ.1,500 టికెట్‌తో దేవుడిని చూడాలంటే జిల్లా కలెక్టర్ సిఫారసు తప్పనిసరి. ఆయన ఓకే చేసిన వారికే టికెట్లు ఇస్తున్నారు. మిగిలిన వారికి ఆ టికెట్లు అందడం లేదు. కలెక్టర్ కరుణిస్తేనే దైవదర్శనం. లేదంటే...అంతే. గత రెండేళ్లుగా విశాఖపట్నంలో ఇదే జరుగుతోంది. దేవదాయ శాఖపై కలెక్టర్ పెత్తనం ఏమిటి? అంటూ ఇప్పటికే ఆలయ ధర్మకర్త అశోక్‌గజపతిరాజు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇది స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ అని, నిర్ణయాలు దేవస్థానమే తీసుకోవాలని సూచించా



రు. కానీ అది అమలు కావడం లేదు. దేవస్థానంపై ఇప్పటికీ కలెక్టర్ పెత్తనమే నడుస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే చందనోత్సవానికి ప్రొటోకాల్ దర్శనాలన్నీ తెల్లవారుజామున గంటన్నరలోపే పూర్తి చేస్తామని ప్రకటించారు. అంతరాలయ దర్శనాలు ఎవరికీ లేవని కూడా వెల్లడించారు. మిగిలిన భక్తులు

... మిగతా 6వ పేజీలో


సమావేశంలో మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు


ప్రచారంలో కరపత్రాలు అందిస్తున్న బీజేపీ నేత సునీల్‌కుమార్

జగన్‌కు ఓటువేస్తే భవిష్యత్తు అంధకారం

» నార్త్ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు

కంచరపాలెం, మే 7: ఎన్నికల్లో సీఎం జగన్ నేతృత్వంలోనే అధికార వైసీపీకి మళ్లీ ఓటు వేస్తే రాష్ట్ర భవిష్యత్తు సర్వనాశనమవుతుందని, ఈ స్థితిలో ఎన్నికల్లో ప్రతి ఓటరు ఆలోచించి వ్యవహరించాలని ఉత్తర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. జీవీఎంసీ 55వ వార్డు పరిధి ధర్మానగర్‌లో మంగళవారం భారీ సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విష్ణుకుమార్‌రాజు గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. ఐదేళ్లుగా వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని, అభివృద్ధి జాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయాన్ని ఎదిరించిన వారిపై కేసులు పెట్టి బెదిరించడం వారి నైజంగా మారిందన్నారు. ఇలా కేసులకు ఎవరూ భయపడేది లేదన్నారు. గతంలో ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పుడు ధర్మానగర్‌లో రోడ్లు, సామాజిక భవనాలు, ఇళ్లు నిర్మించి పేదలకు నిస్వార్థం సేవలందించినట్టు వివరించారు. అలాగే, అతలాకుతలమైన ఆంధ్రప్రదేశ్ మళ్లీ గాడిలో పడాలంటే చంద్రబాబు లాంటి అనుభవజ్ఞులు ముఖ్యంత్రికావాలని అన్నారు. వైసీపీకు ఓటు వేస్తే ప్రజలు ఉన్న ఇళ్లను కూడా లాగేసుకుని దోపిడీ చేస్తారన్నారు. ఒక ప్రణాళిక కలిగిన చంద్రబాబును ముఖ్యమంత్రినిచేయడం అత్యావశ్యకమన్నారు. రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కణిత విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి జోగా గోవింద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి ప్రతినిధులు పసుపులేటి ఉషాకిరణ్, నజీర్, బొడ్డేపల్లి రఘు, చంటి, టీడీపీ సీనియర్ నాయకులు జోగా వెంకటరాజు, బింగి రాజురెడ్డి, ఈతలపాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి ఘన నివాళులు

సీతమ్మధార: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా విష్ణుకుమార్‌రాజు సీతమ్మధారలోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే, విష్ణుకుమార్‌రాజుకి మద్దతుగా ఆయన అల్లుడు సునీల్ అగర్వాల్ సీతమ్మధారలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.

మురళీనగర్; గ్రేటర్ 47వవార్డు జయప్రకాష్‌నగర్, తిక్కవానిపాలెం ప్రాంతాల్లో విష్ణుకుమార్‌రాజు అల్లుడు సునీల్ కుమార్ జోరుగా ప్రచారం చేశారు. జయప్రకాష్ నగర్ గ్రామ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ కూటమి అభ్యర్థుల విజయంతో వచ్చే మార్పుని వివరించారు.


సభలో ఆవేదన వ్యక్తంచేస్తున్న కుమ్మరివీధి మహిళలు


మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని

వైసీపీ ఐదేళ్ల పాలనలో మోసపోయాం

» దక్షిణ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ ఎదుట మహిళల ఆవేదన

» ప్రచార సభలో ప్రభుత్వ వైఫల్యాలపై ఏకరువు

జగదాంబ కూడలి, మే 7: దక్షిణ నియోజవర్గంలో వైసీపీ ప్రభుత్వ మోసాలపై మహిళలు గొంతెత్తారు. ఐదేళ్లు మౌనంగా ఉన్నవారు తమ ఆక్రందనను వ్యక్తంచేశారు. ప్రభుత్వ పథకాల్లో కుట్రపూరితంగా వ్యవహరించి కోత విధించిందంటూ ఆరోపించారు. దక్షిణం జనసేన అభ్యర్థి వంశీకృష్ణ ఎన్నికల పర్యటనలో ఆయన దృష్టికి తమకు జరిగిన అన్యాయాన్ని దృష్టికి తెచ్చారు. మంగళవారం గ్రేటర్ 30వ వార్డు కుమ్మరవీధిలో వంశీకృష్ణ ఎన్నికల ప్రచార సభను నిర్వహించారు. ఈనేపథ్యంలో మహిళలు, స్థానికులు వంశీకృష్ణ మాట్లాడుతున్న సందర్భంలో ఓ మహిళ గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో తమకు ఏ లబ్ధి జరగలేదని ఏ కరువు పెట్టారు. ఇళ్ల స్థలాలు కానీ, ఇళ్లు గానీ దక్కలేదని వంశీకి వివరించారు. ప్రస్తుత ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్, కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం ఈ విషయంలో దగా చేశారని ఆరోపించారు, చేయూతలో కరెంట్ బిల్లుల పేరుతో చాలామందికి కోత వేశారన్నారు. అమ్మఒడి చాలా మందికి రాలేదని వివరించారు. వైసీపీ వారికే అన్ని పథకాలు, పదవులు కేటాయించినట్టు ఆరోపించారు. మహిళలకు కుట్టుమిషన్లు ఇవ్వలేదన్నారు. స్పందించిన వంశీకృష్ణ అ ర్హులందరికీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాల్లో న్యాయంచేస్తామని హామీ ఇచ్చారు. ఇళ్ల, స్థలాలను మంజూరు చేస్తామన్నారు. కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు. తన గుర్తు గాజుగ్లాసు, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వంశీకృష్ణ ప్రచార ర్యాలీ నిర్వహించారు. టీడీపీ నాయకులు డొకర రమణ, మాజీ కార్పొరేటర్ శేషులత, మహిళా ప్రతినిధి డొకర మౌనిక, సుంకరి అయ్యప్ప, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలి

మహారాణిపేట: కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్య మంత్రిగా చేయాలని బాలకృష్ణ కుమార్తె, ఎంపీ అభ్యర్థి ఎం శ్రీ భరత్ సతీమని తేజస్విని పిలుపునిచ్చారు. 29 వ వార్డులో వంశీకృష్ణతో కలిసి ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈసందర్భంగా తేజస్విని మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్6 పథకాలను చేరువచేస్తామన్నారు.శ్రీభరత్‌ను ఎంపీగా గెలిపిస్తే.. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులను తీసుకువస్తారన్నారు. విశాఖ ఉక్కును ప్రవేట్‌పరం కాకుండా కాపాడుతారన్నారు. యువతకు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో వార్డు నాయకులు నారాయణ, గణేష్, బంగార్రాజు, నాయకులు పాల్గొన్నారు.

అధికారం కోసం వైసీపీ అడ్డదారులు

» టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్



రెల్లి సంఘ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీభరత్

మహారాణిపేట, మే 7: ప్రజలను మరోసారి మోసం చేసి అధికారంలోకి రావాలని వైసీపీ చూస్తోందని టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం శ్రీభరత్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో రెల్లి సామాజిక వర్గ సంఘ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రెల్లి కులస్తులకు ఆర్థిక, సామాజికంగా గుర్తింపు టీడీపీతోనే వస్తుందన్నారు. కూటమి గెలవడం ద్వారా విశాఖలో అభివృద్ధితోపాటు సామాజిక అసమానతలు లేకుండా చూస్తామన్నారు. ఈ సమావేశంలో కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ నాయకులు అంబికా కృష్ణ, సీతంరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


ఎంవీఐ మాధవికి డాక్టరేట్


ఎంవిఐ మాధవిని సత్కరిస్తున్న డీటీసీ రాజారత్నం, సహోద్యోగులు

మాధవధార, మే 7; విశాఖ రవాణాశాఖ కార్యాలయంలో మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న మాధవికి డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఆమె వాహనాల ఫ్యూయల్ సంబంధిత సబ్జెక్టుపై చేసిన పరిశోధనకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ లభించింది. ఈ నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు ఈ మేరకు కార్యాలయంలో మంగళవారం ఆమెను సన్మానించారు. డీటీసీ జి.సి.రాజారత్నం అభినందనలు తెలిపారు. ఆర్టీఓ రామ్ కుమార్, కార్యాలయ ఏఓ రఘుబాబు, ఎంవీఐలు, సహాయ ఎంవీఐలు, సహోద్యోగులు ఈ అభినందన సభలో ఉన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో జనానికి నష్టం

» టీడీపీ సీనియర్ నాయకుడు అయ్యన్నపాత్రుడు ధ్వజం


ఆధారాలు చూపుతున్న అయ్యన్నపాత్రుడు

మహారాణిపేట, మే 7: ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని టీడీపీ నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి, ఆపార్టీ సీనియర్ నాయకుడు చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. ఈస్థితిలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఆలోచనతో ఓటు వేసి జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సీపట్నంలో ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో అనుచితంగా వ్యవహరిస్తున్న సంబంధిత ఆర్‌డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమంతు జయరాంపై చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తాను పోస్టల్ బ్యాలెట్‌ల ఓటింగ్‌లో ఆర్‌వో వ్య వహరించిన తీరుపైఎలక్షన్ కమిషనర్ మీనాకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఆర్‌వో ఓటింగ్ ఏజెంట్ల కు సంబంధించి పత్రాలపై ఆర్ఓ సంతకాలు లేకుండా ఇచ్చారన్నారు. ఈ విషయం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మీనాకు ఫిర్యాదు చేయగా, వెం టనే ఆయన స్పందించి ఆర్‌వోను మం ద లించినట్టు చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి పాల్గొన్నారు.

రోడ్డుపై కూలిన చెట్టు.. తప్పిన ప్రమాదం

సీతమ్మధార, మే 7: సత్యం జం క్షన్ నుంచి బుల్ల య్య కళాశాలకు వెళ్లే ప్రధాన రహదారిలో డివైడర్ పక్కన గల చెట్టు మం గళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా రోడ్డుపై కూలిపోయింది. చెట్టు పడే సమయానికి సరిగ్గా రెండు కార్లు ప్రయాణిస్తున్నా అవి ఘటనా స్థలానికి ముందు వెనుక ఉండటంతో ఏమీ జరగలేదు. అయితే, రాకపోకలకు అంతరాయం కలిగింది.

వైసీపీ గెలుపే లక్ష్యం కావాలి

» పార్టీ శ్రేణులకు కేకే రాజు పిలుపు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కేకే రాజు

సీతమ్మధార, మే 7 : రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి వైసీపీ గెలుపునకు కృషి చేయాలని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు కోరారు. ఈ మేరకు మంగళవారం పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ఆరు రోజులు మాత్రమే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పరంగా గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిచే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, నాయకులు వుడా రవి, జీవీ రవిరాజు, భరణికాన రామారావు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

'అల్లూరి'కి కేకే రాజు నివాళి

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, ఉత్తరం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు సీతమ్మధారలోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.


యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో కేకే రాజుకు సన్మానం

యాదవులకు పెద్దపీట

మాధవధార; వైసీపీ సర్కారులో యాదవులకు సముచిత స్థానం కల్పించినట్టు ఉత్తర వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు పేర్కొన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి యాదవులతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇలా అన్ని వర్గాలకు సమన్యాయం చేశారన్నారు. మురళీనగర్ బిర్లా జంక్షన్‌లోని కేరళ కళా కేంద్రంలో మంగళవారం రాత్రి జరిగిన యాదవ కులస్థుల ఆత్మీయ సమావేశంలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. యాదవ కులపెద్ద భరణికాన.రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, నాయకులు లక్ష్మీపార్వతి. మాజీ ఎమ్మెల్యే పిన్నింటి.వరలక్ష్మి, మేయరు గొలగాని.హరివెంకటకుమారి, కార్పొరేటర్లు చల్లా.రజని, సారిపల్లి.గోవింద్, ఆర్.జగన్నాథం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

సజావుగా హోమ్ ఓటింగ్


వన్‌టౌన్‌లో ఓటర్ల వద్దకు వెళ్తున్న అధికారులు, సిబ్బంది


ఉత్తరంలో పోలింగ్ సమ గ్రితో ఇళ్లకు వెళ్తున్న ఎన్నికల సిబ్బంది


ఓటు వేసిన అనంతరం ఇంక్ మార్కు వేస్తున్న దృశ్యం

సీతమ్మధార, మే 7: హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని ఉత్తర నియోజకవర్గ రిటర్నింగ్ అధి కారి డి.అఖిల మంగళవారం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్తరంలో హోమ్ ఓటింగ్ ఓటర్లు 249 మంది ఉండగా, వారికి కోసం ప్రత్యేకంగా 12 టీమ్‌లను ఏర్పాటు చేశారు. సీనియర్ సిటిజన్స్ 199 మంది, 50 మంది దివ్యంగులు ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకున్నారు. పోలీసు బందోబస్తు మధ్య ఈ ప్ర క్రియ పూర్తి చేయించారు. ఓట్లను కవర్‌లో సీల్ చేసి బాక్స్‌లో వేయించారు. అనంతరం ఓటు వేసిన వారికి ఇంక్‌మార్కు వేశారు. సీతమ్మధారలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో పోలీసులు ఓటింగ్‌కు వీలుగా రిటర్నింగ్ అధికారి డి.అఖిల సమక్షంలో రెండు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈనెల 13న ఎన్నికల బందోబస్తు వెళ్లాల్సి ఉన్నందున వీరికి బ్యాలెట్ ఓటింగ్ వేసేందుకు అవకాశం కల్పించారు. 394 మంది పోలీసులకు ఓటు వేయనున్నట్లు అసిస్టెంట్ ఆర్‌వో, తహసీల్దార్ శ్రీరామమూర్తి తెలిపారు.

దక్షిణ నియోజకవర్గంలో..

జగదాంబ కూడలి: ఎన్నికల కమిషన్ తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన హోమ్ ఓటింగ్ ప్రక్రియ దక్షిణ నియోజకవర్గం పరిధిలో మంగళవారం సజావుగా జరిగింది. గ్రేటర్ 30వ వార్డు కుమ్మరవీధిపరిధిలో మధ్యాహ్నం 85 ఏళ్లుదాటిన వారు ముగ్గురు, దివ్యాంగ ఓటరు ఒకరు ఇళ్ల వద్ద ఓటు హక్కును వినియోగించున్నారు. వార్డు పరిధిలో 9 మంది వరకు వృద్ధులు, దివ్యాంగులు (40శాతం వైకల్యం) ఓటు హక్కు కలిగిఉన్నట్లు ఆర్‌వో తెలిపారు.

మహారాణిపేట: దక్షిణ నియోజకవర్గంలో హోమ్ ఓటింగ్‌లో 120 పాల్గొన్నట్టు నియోజకవర్గర రిటర్నింగ్ అధికారి తెలిపారు. హోమ్ ఓటింగ్‌ను మంగళవారం నిర్వహించారు.

అక్కయ్యపాలెం ప్రాంతంలో..

అక్కయ్యపాలెం: వయోవృద్ధులు, బెడ్ పేషెంట్లు, వికలాంగులు ఇళ్ల వద్దనే మంగళవారం ఓటు వేశారు. ఈ మేరకు అక్కయ్యపాలెం, ఎన్‌జీజీఓస్ కాలనీ, తాటిచెట్లపాలెం, రైల్వేన్యూకాలనీ తదితర ప్రాం తాల్లోని ఓటర్ల ఇళ్ల వద్దకే ఎన్నికల అధికారులు, బీఎల్వోలు, పోలీసులు, వీడియోగ్రాఫర్, ఫొటోగ్రాఫర్లు వెళ్లి కుటుంబ సమక్షంలో బ్యాలెట్ బాక్సులో ఓట్లు వేయించారు.

చందనోత్సవం టికెట్ల మాయాజాలం

... 5వ పేజీ తరువాయి

దర్శనాల కోసం రూ.300, రూ.1,000, రూ.1,500 విలువైన టికెట్లు ముద్రించారు. ఇవికాకుండా ఉచిత దర్శనాలు ఉంటాయి. ఈ టికెట్లను బ్యాంకుల్లో విక్రయిస్తున్నారు. ఈ నెల 4వ తేదీన ప్రారంభించి, 8వ తేదీతో ముగిస్తామని ప్రకటించారు. వీటిలో రూ.1,500 విలువైన టికెట్లు రోజుకు 300 చొప్పున ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. ఇప్పటివరకు 1,200 టికెట్లు మాత్రమే అమ్మారు. కానీ 4,500 ముద్రించారు. చివరిరోజైన బుధవారం మరో 300 టికెట్లు ఆన్‌లైన్‌లో ఇస్తారు. అంటే ఆన్‌లైన్‌లో 1,500 టికెట్లు అమ్మి మిగిలిన మూడు వేల టికెట్లు రిజర్వ్‌లో ఉంచారు. ఎవరైనా ఈ టికెట్లు కావాలనుకుంటే లేఖలు సమర్పించాలని, ఒక లేఖపై నాలుగు మాత్రమే ఇస్తామని ప్రకటించారు. దీంతో చాలామంది నగర ప్రముఖులు, దాతలు, వ్యాపారులు, అధికారులు ఈఓ కార్యాలయంలో లేఖలు సమర్పించారు. కానీ అత్యధికులకు ఇప్పటివరకూ ఎటువంటి సమాచారం లేదు. ఆ లేఖలను కలెక్టర్‌కు పంపుతామని, వాటిలో ఎన్నింటికి ఆమోదం లభిస్తే...వారికే టికెట్లు ఇస్తామని దేవస్థానం అధికారులు చెబుతున్నారు. ఈ టికెట్ల విక్రయంలో కలెక్టర్ పాత్ర ఏమిటి? ఎందుకు? అనేది వెల్లడించడం లేదు. గత ఏడాదీ ఇలాగే చేశారు. స్వామి వారికి నిత్యం పూజలు, దానాలు చేసే వారికి కూడా టికెట్లు ఇవ్వడం లేదు. వారికి నచ్చిన వారికి ఈ టికెట్లు అమ్ముకుంటున్నారు. గత ఏడాది కూడా ఈ విషయం నిరూపితమైంది. వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ ఏడాది కూడా అదే ధోరణితో ఉన్నారు. ఎవరికి ఇస్తారో మరి. ఈసారి ప్రొటోకాల్ లేదు కాబట్టి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఛైర్మన్లు ఇలాంటి వారిని నెత్తిన పెట్టుకోవలసిన అవసరం లేదు. కానీ వారి కోసమే ఈ టికెట్లు పక్కన పెట్టారని ప్రచారం జరుగుతోంది. నిజంగా అధికారులకు చిత్తశుద్ధి ఉంటే... ఎవరికి ఎన్ని టికెట్లు ఇచ్చారో వివరాలు వెల్లడించాలని, వెబ్‌సైట్‌లో పేర్లు పెట్టాలని నగర ప్రముఖులు డిమాండ్ చేస్తున్నారు.

శాశ్వత దాతలకూ రిక్తహస్తాలు

దేవస్థానానికి లక్ష రూపాయల విరాళం ఇస్తే చందనోత్సవం రోజున శీఘ్ర దర్శనం చేసుకోవడానికి అనుమతి ఇచ్చేవారు. ఆ తరువాత అలా విరాళాలు ఇచ్చేవారికి పదేళ్లు మాత్రమే ఆ సౌకర్యం అని గడువు పెట్టారు. కరోనా సమయంలో రెండేళ్లు దర్శనాలు కల్పించలేదు. ఆ దాతలంతా తమకు ఆ రెండేళ్లు అదనంగా ఇవ్వాలని కోరుతున్నారు. అలా ఇవ్వలేకపోతే రూ.1,500 విలువైన టికెట్లు అయినా కేటాయించాలని అభ్యర్థిస్తున్నారు. ఇలా లేఖలు సమర్పించిన వారికి దేవస్థానం నుంచి ఇప్పటి వరకూ సమాధానం లేదు. తమకు నచ్చినవారికి మాత్రమే శీఘ్ర దర్శనాలు చేయిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లాలో 70 శాతం హోం ఓటింగ్

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 85 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులు ఇళ్ల నుంచి ఓటు వేసే ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1404మంది ఓటర్లు ఉండగా తొలిరోజు 980మంది ఓటు హక్కు విని యోగించుకున్నారు. ఇప్పటి వరకు పోలింగ్ రోజున సమీపంలో బూత్ కు వెళ్లేందుకు అనేక వ్యయప్రయాసలకు గురయ్యే దివ్యాంగులు, వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేశారు. ఇందుకు ప్రతి నియోజకవర్గంలో రూట్‌ల వారీగా ఏడుగురి సభ్యులతో కూడిన బృందం పాల్గొన్నారు. బుధ, గురువారం కూడా హోం ఓటింగ్ కొనసాగనున్నది.


తాటిచెట్లపాలెంలో దివ్యాంగుడితో ఓటు వేస్తున్న ఉద్యోగులు

జనం జంప్

... 5వ పేజీ తరువాయి

బాధ్యత అప్పగించిన నేతలకు పంపించడం కనిపించింది.

సభ మధ్యలోనే వెనుతిరిగిపోతున్న మహిళలను సీఎం ప్రసంగం ముగియకుండానే ఎందుకు వెళ్లిపోతున్నారని ఆరా తీస్తే 'మాకు ఇచ్చిన రూ.300కి మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి ఏడు గంటలు వరకూ ఇక్కడే ఉండిపోవాలా? ఇంట్లో పనులేవీ ఉండవా?' అంటూ ఎదురు ప్రశ్నించారు. సీఎం తన ప్రసంగంలో ఉత్తరాంధ్రకు నాలుగు మెడికల్ కాలేజీలు ఇచ్చామని, భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, నాలుగుచోట్ల కొత్తగా పోర్టులు, ఫిష్ జోన్‌లు నిర్మిస్తున్నామని, నాడు-నేడులో భాగంగా పాఠశాలలు, ఆస్పత్రుల రూపురేఖలు మార్చేశామని, రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు ఏర్పాటుచేయడంతోపాటు వలంటీర్ ద్వారా ప్రజల వద్దకే పథకాలను పంపిస్తున్నామని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామని...అంటూ ప్రసంగం ఆసాంతం తన గొప్పలు చెప్పుకోవడానికే పరిమితమయ్యారు

ఎమ్మెల్యే నాగిరెడ్డి పేరెత్తని ముఖ్యమంత్రి

గాజువాకలో మంగళవారం జరిగిన సభలో స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పేరును ముఖ్యమంత్రి జగన్ ఎక్కడా ప్రస్తావించకుండానే సభను ముగించేశారు. ఎంపీ అభ్యర్థిని బొత్స ఝాన్సీ కూడా నాగిరెడ్డి పేరు ప్రస్తావించలేదు. ముఖ్యమంత్రి, ఎంపీ అభ్యర్థినీ ఇద్దరూ కనీసం మాటమాత్రంగానైనా ఎమ్మెల్యే నాగిరెడ్డి పేరు ప్రస్తావించకపోవడం వైసీపీ నేతల్లో చర్చనీయాంశమైంది. గాజువాక వచ్చిన సీఎం జగన్ కనీసం టికెట్ ఇవ్వకుండా పక్కనపెట్టేశాననే సానుభూతితోనైనా ఎమ్మెల్యే పేరు ప్రస్తావించాలని, అలా చేయకపోవడం తమకు బాధ కలిగించిందంటూ నాగిరెడ్డి అభిమానులు ఆవేదన వ్యక్తంచేశారు.

స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణ నా వల్లే ఆగింది

... 5వ పేజీ తరువాయి

నగరానికి వచ్చిన జగన్ కనీసం ఆ విషయాన్ని పట్టించుకోకపోగా, దీక్షా శిబిరాన్ని సందర్శించిన పాపాన పోలేదు. కార్మిక సంఘాల నేతలు సీఎం జగన్‌ను కలిసేందుకు చాలాసార్లు యత్నించినా కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. స్టీల్‌ప్లాంటు ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లు 50 వేలకు పైగా ఉండడంతో ఉక్కు కార్మిక సంఘాల నాయకులను వైసీపీ నాయకులు గత నెల 21న నగరానికి వచ్చిన జగన్ వద్దకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పరిష్కరించదగిన పలు సమస్యలను కార్మిక సంఘ నాయకులు ప్రస్తావించారు. విజయనగరం జిల్లా గర్భాంలో మాంగనీస్ గనులను, పక్కనే సారిపల్లిలో ఇసుక గనుల లీజు కాలం ముగిసిపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటిని రెన్యువల్ చేయడం లేదని, వాటిని త్వరగా రెన్యువల్ చేయాలని కోరారు. దానికి సీఎం దిమ్మతిరిగే విశ్లేషణ ఇచ్చారు. 'నాకు సిమెంట్ ప్లాంటు ఉంది. అందులో జిప్సం 0.5 శాతం నుంచి 1 శాతం వాడతాను. అలాగే మీరు స్టీల్ తయారీలో ఐరన్‌ఓర్ 98 శాతం వాడుతూ, మిగిలిన ముడి పదార్థాలు 2 శాతం వాడతారు. కాబట్టి మీరు ఐరన్‌ఓర్ గనులపై దృష్టిపెట్టండి. వీటి సంగతి మరిచిపోండి' అంటూ సమాధానం ఇచ్చారు. అంటే వాటిని రెన్యువల్ చేయలేమని పరోక్షంగా స్పష్టంచేశారు.

బొగ్గు కొరత వల్ల తాము ప్రతి నెలా రూ.80 కోట్ల నుంచి రూ.90 కోట్ల విద్యుత్ వినియోగిస్తున్నామని, అందుకు ఏ నెలకు ఆ నెల చెల్లించాలని ఈపీడీసీఎల్ నోటీసులు ఇస్తూ ఒత్తిడి పెడుతోందని, వాటిని వాయిదాలో చెల్లించడానికి అనుమతించాలని ఉక్కు నాయకులు కోరారు. దానికి కూడా సీఎం నిరాకరించారు. 'డిస్కమ్‌లకు లక్ష కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయి. మీరు కాకపోతే బిల్లులు సకాలంలో ఇంకెవరు కడతారు?' అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నాయని, ఈ నెల 50 శాతం జీతాలే ఇచ్చారని, సంస్థ నష్టాల్లో ఉందని నాయకులు వివరించగా, సీఎం జగన్...స్టీల్ ప్లాంటు నష్టాల్లో ఉందా? అంటూ రెండు, మూడుసార్లు రెట్టించి అడిగారు. దాంతో నాయకులు అవాక్కయ్యారు. 2020-21 ఆర్థిక సంవత్సరం తరువాత వరుసగా నష్టాలు వస్తున్నాయని, ఇప్పటికి రూ.6 వేల కోట్ల నష్టాల్లో ఉంటే....ఆ విషయమే తెలియదన్నట్టుగా ముఖ్యమంత్రి మాట్లాడడం కార్మిక సంఘాల నాయకులు జీర్ణించుకోలేకపోయారు.

కానీ ఆ విషయాన్ని పూర్తిగా మరిచిపోయినట్టు గాజువాకలో జరిగిన ప్రచార సభలో సీఎం జగన్ మాట్లాడడం స్టీల్‌ప్లాంటు కార్మిక సంఘాల నేతలు, ఉద్యోగులను విస్మయానికి గురిచేసింది. అదేవిధంగా గంగవరం పోర్టులో నిర్వాసిత కార్మికుల సమ్మె కారణంగా ప్రస్తుతం స్టీల్‌ప్లాంటుకు ముడి పదార్థాలు అందని పరిస్థితి ఏర్పడింది. దాంతో ఉత్పత్తి పడిపోయి, కర్మాగారం మరింత నష్టాల్లోకి వెళ్లింది. గత నెల రోజులుగా ఈ సమస్య ఉన్నా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కనీసం పట్టించుకోలేదు. ఆ సమస్య పరిష్కారానికి ఎటువంటి చొరవా తీసుకోలేదు.

విదేశీ విద్య...మిథ్య!

... 5వ పేజీ తరువాయి

చేరేందుకు అప్పట్లో అవకాశం కల్పించగా, వైసీపీ సర్కార్ ప్రత్యేకంగా పేర్కొన్న 21 సబ్జెక్టుల్లో మాత్రమే ఉన్నత విద్యకు అవకా శాన్ని కల్పించింది. దీనివల్ల మరింతమంది విద్యార్థులు అనర్హులుగా మారిపో యారు. విద్యార్థి పూర్తిచేసిన కోర్సులో అన్నింటా కలిపి 60 శాతం మార్కులు రావాలని, అంతకంటే తక్కువ ఉంటే పథకానికి అనర్హులుగా ప్రకటించింది. ఇది కూడా విద్యార్థుల సంఖ్యను తగ్గించే ఎత్తుగడలో భాగమేనని పలువురు పేర్కొన్నారు. విదేశాల్లో ఎంబీబీఎస్ చేసే విద్యార్థులు నీట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించాలన్నది మరో నిబంధన. అయితే నీట్‌లో మంచి ర్యాంకు వస్తే దేశంలోనే ఎంబీబీఎస్ పూర్తిచేస్తామని, ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం ఏమిటని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ తరహా నిబంధనలు పథకానికి దూరం చేయడానికేనని పేర్కొంటున్నారు.

రెండేళ్లలో 29 మందికే

గత రెండేళ్లుగా పథకాన్ని అమలు చేస్తుండగా జిల్లాలో కేవలం 29 మందికి మాత్రమే ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. 2022-23 విద్యా సంవత్సరంలో 19 మందికి, 2023-24 విద్యా సంవత్సరంలో పది మందికి మాత్రమే పథకం వర్తించింది. అదే టీడీపీ ప్రభుత్వ హయాంలో 238 మంది విద్యార్థులు విదేశీ విద్యా దీవెన పథకంలో భాగంగా రూ.22.89 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందుకున్నారు.

51వ వార్డులో నీటి సరఫరా బంద్

మురళీనగర్, మే 7; మాధవధార ఉడాకాలనీ పరిసర ప్రాంతాలు సహా 51వవార్డులో పలు ప్రాంతాలకు నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీనిపై సంప్రదిస్తే.. సంబంధిత జీవీఎంసీ అధికారులనుంచి స్పష్టమైన సమాధానం రావడంలేదు. జీవీఎంసీ తప్పిదమని ఎన్‌సీపీ... కాదని జీవీఎంసీ ఏఈలు మాట దాటవేస్తున్నారు. పక్కపక్క వీధుల్లో కొన్ని ఇళ్లకు అందుతున్న నీరు మరోచోట నివాసితులకు సరఫరా కావడంలేదు. దీంతో ప్రైవేట్ ట్యాంకర్లతో నీటిని కొని తెచ్చుకుని అవసరాలు తీర్చుకుంటున్నారు.


కుళాయినుంచి రాని నీరు



జైఆంధ్రా కాలనీలో హోం ఓటింగ్‌కు వచ్చిన పోలింగ్ సిబ్బంది

హోం ఓటింగ్ ప్రారంభం

మల్కాపురం, మే 7: సార్వత్రిక ఎన్నికల్లో వయోవృద్ధులు (85 ఏళ్ల పైబడినవారు), దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేసే కార్యక్రమానికి మంగళవారం పారిశ్రామిక ప్రాంతంలో శ్రీకారం చుట్టారు. ఏడుగురితో కూడిన బృందం వయోవృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి హోం ఓటింగ్ వేయించారు. ఎన్నికల నిబంధనలను పాటిస్తూ ఈ ప్రకియను ములగాడ తహసీల్దార్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. బుధవారం కూడా హోం ఓటింగ్ జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

63వ వార్డులో 8 మంది హోం ఓటింగ్..

సింధియా: జీవీఎంసీ 63వ వార్డులో ఎన్నికల సిబ్బంది హోం ఓటింగ్‌ను చేపట్టారు. జైఆంధ్రా కాలనీ, కాకరలోవ, చింతలలోవ ప్రాంతాల్లో హోం ఓటింగ్‌ను నిర్వహించారు. 85 ఏళ్ల దాటిన వయోవృద్ధులు, దివ్యాంగులు సుమారు ఎనిమిది మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముందుగానే ఆర్‌వో కార్యాలయ సిబ్బంది హోం ఓటింగ్‌కు అర్హులైన వారిని గుర్తించడం వల్ల నేరుగా వారి ఇళ్లకు ఓట్లు వేయించారు.

పెందుర్తి నియోజకవర్గంలో..

పెందుర్తి: పెందుర్తి నియోజకవర్గ పరిధిలో 85 ఏళ్ల దాటిన వయోవృద్ధులు, దివ్యాంగులు హోం ఓటింగ్‌లో పాల్గొనేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం నియోజకవర్గాన్ని నాలుగు రూట్లుగా విభజించి పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్స్‌లతో వారిళ్లకు వెళ్లి అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఓటింగ్ నిర్వహించారు. ఇక్కడ మొత్తం 119 ఓట్లు ఉండగా 84 మంది హోమ్ ఓటింగ్‌ను వినియోగించుకున్నారు.

52, 90 వార్డుల్లో..

ఎన్.ఎ.డ.జంక్షన్: జీవీఎంసీ 52, 90 వార్డులో పరిధిలోని బుచ్చిరాజుపాలెం, లక్ష్మీనగర్ ఈ, ఎఫ్ బ్లాక్, గాంధీనగర్, జయప్రకాశ్‌నగర్, శాంతినగర్, పరిసరాల్లోని వయోవృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి పోలింగ్ సిబ్బంది వారితో హోం ఓటింగ్ వేయించారు. ఆయా వార్డుల పరిధిలో 80 శాతం వరకు హోం ఓటింగ్ పూర్తయినట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పీవో కృష్ణారెడ్డి, ఏపీవో సింహాచలం, హేమంత్‌రెడ్డి, అజిత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బొర్రమాంబ ఆలయంలో పూజలు

అగనంపూడి, మే 7: జీవీఎంసీ 85వ వార్డు పరిధి అగనంపూడి ఉక్కు నిర్వాసిత గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత బొర్రమాంబ ఆలయంలో మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని నూతన వస్త్రాలు, పుష్పాలతో అలంకరించగా, పరసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. బొర్రమాంబ పారాయణ సేవా సమితి మహిళలు ఆలయంలో లలితా, విష్ణుసహస్రనామ పారాయణాలను పఠించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిత్రా గణేశ్, పారాయణ సేవా సమితి ఆర్గనైజర్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

చందనోత్సవం ఏర్పాట్లపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం, మే 7 : వరాహలక్ష్మీనరసింహస్వామి చందనోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో అదనపు కమిషనర్ విశ్వనాథన్, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, కొండపైన, దిగువన మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసి, నిరంతరం నీరందేలా చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలతో పాటు స్వామివారి దర్శన మార్గాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణకు మూడు షిఫ్టుల్లో సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు.

సినిమా గైడ్

- **రత్నం :** జగదాంబ, శరత్, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** శ్రీకన్య, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** మెలోడి, శారద, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), తాతా (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **మంజుమ్మెల్ బోయ్స్ :** సంగం, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 22, వంకాయలు (తెలుపు) 18, వంకాయలు (నలుపు) 18, బెండకాయలు 28, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 34, బీరకాయలు 42, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 34, క్యాబేజీ 20, క్యారెట్ 30, దొండకాయలు 28, బంగాళదుంపలు 27, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 150, మునక్కాడలు (కిలో) 30, బరబాటి 32, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 32, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 185, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 42, కీరదోస 28, క్యాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 42, చిలగడదుంపలు 38, కంద 60, దేముడుచిక్కుడు 52, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	475
విజయనగరం	479
శ్రీకాకుళం	479

చికెన్ ధరలు

బ్రాయిలర్

రైతు ధర	-- 133
ఫారం ధర	-- 153
విత్ స్కిన్	-- 276
స్కిన్‌లెస్	-- 286

మరికొన్ని సిటీ వార్తలు పేజీ IIIలో..

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు స్పందన భేష్

పెందుర్తి నియోజకవర్గంలో మొత్తం 84 శాతం ఓటింగ్

నేడు కూడా నిర్వహణ: ఈఆర్‌వో శేష శైలజ



పెందుర్తిలో క్యూలో ఉన్న ఉద్యోగులు

పెందుర్తి, మే 7: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే కార్యక్రమన్ని పెందుర్తి నియోజవర్గానికి సంబంధించి మంగళవారం నిర్వహించగా మంచి స్పందన వచ్చింది. ఇక్కడి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రారంభమవ్వగా అధిక సంఖ్యలో ఉద్యోగులు బారులుతీరారు. ఉద్యోగుల పేరు, వారి గుర్తింపు కార్డు, ఓటింగ్ ఐడీ పరిశీలన, గెజిటెడ్ అధికారి సంతకం, తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించాక పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడంతో ఓటింగ్ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది. బుధవారం కూడా ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కొనసాగుతుందని ఈఆర్వో శేషశైలజ తెలిపారు. నియోజకవర్గ పరిధిలో గల ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

84 శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

నియోజకవర్గ పరిధిలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 84 శాతం నమోదైనట్టు ఎన్నికల పోలింగ్ అధికారి వెంకట్ తెలిపారు. మొత్తం 2,640 ఓట్లు ఉండగా మంగళవారం ఇక్కడ నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో 624 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే గత రెండు రోజులుగా ఏయూలో నిర్వహించిన పోలింగ్ కేంద్రంలో పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించిన 1,594 మంది ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. దీంతో మొత్తం 2,218 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగులకు ప్రలోభాల వల!

ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కీలకం కావడంతో వివిధ పార్టీల అభ్యర్థులకు చెందిన ఏజెంట్లు ప్రలోభాలకు తెర తీశారు. ఉద్యోగుల వివరాలు తెలుసుకుని వారి ఇళ్లకు వెళ్లి బేరసారాలు సాగించినట్టు తెలిసింది. అలాగే పోలింగ్ కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయం బయట ఉద్యోగులను ప్రలోభ పెట్టేందుకు యత్నించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేల వరకు వెచ్చించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగా పోలింగ్ కేంద్రం బయట ఏజెంట్లు తిరుగుతున్నా ఎటువంటి తనిఖీలు చేపట్టకపోవడం శోచనీయం.

గాజువాక జోనల్ కార్యాలయంలో ఓటింగ్‌లో ఓటింగ్‌లో పాల్గొన్న పోలీసులు

గాజువాక: జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో పోలీసుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పలువురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో సుమారు మూడు వందల మంది పోలీసులు ఉండగా, మంగళవారం 232 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. బుధవారం కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. అదేవిధంగా నియోజకవర్గంలో పోలింగ్ సిబ్బంది హోమ్ ఓటింగ్ నిర్వహించారు. 152 మంది వయోవృద్ధులు, దివ్యాంగులకు గాను 28 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



గాజువాక జోనల్ కార్యాలయంలో బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొన్న పోలీసులు



పద్మనాభనగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్



ర్యాలీలో పాల్గొన్న ఆనంద్‌కుమార్

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

వైసీపీ పశ్చిమ నియోజవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం, మే 7: గడిచిన రెండేళ్లలో 'పశ్చిమ'లో తాను చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఓట్లు వేయవలసిందిగా వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ ఆడారి ఆనంద్‌కుమార్ కోరారు. 91, 92 వార్డుల్లో వైసీపీ కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్నప్పుడే తాను కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానని, తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందేటా చూడడంతో పాటు వివిధ కారణాల పింఛన్లు అందని వారికి సొంత నిధులతో ప్రతినెలా పెన్షన్లు అందిస్తున్నానన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీ బొత్స ఝాన్సీని గెలిపించవలసిందిగా ఆనంద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. కాగా ఆయనకు అడుగడుగునా ప్రజలు పూలమాలలు వేసి మంగళహారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, నియోజకవర్గ పరిశీలకురాలు పేడాడ రమణికుమారి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని మహిళను కోరుతున్న ఆయన మేనకోడలు రోహిణి

'ఆడారి'కి మద్దతుగా బెహరా ప్రచారం

సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా మాజీ కార్పొరేటర్ బెహరా భాస్కరరావు విజ్ఞప్తి చేశారు. గోపాలపట్నంలోని నరసింహనగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో ఆనంద్‌కుమార్ చేపట్టిన అభివృద్ధి పనుల గురించి తెలియజేసి ఆయనను ఎమ్మెల్యేగా, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. వైసీపీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.

60వ వార్డులో 'ఆడారి' మేనకోడలు ప్రచారం

మల్కాపురం: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన మేనకోడలు 60వ వార్డులో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన మేనమామ చాలా మంచోడని, ఆయనను గెలిపిస్తే నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చేయడంతో పాటు నిరుపేదలకు అండగా ఉంటారన్నారు. ఆనంద్‌కుమార్ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు మేనిఫెస్టో కరపత్రాలను రోహిణి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పీవీ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనకు చరమగీతం పాడండి

» జనసేన పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు

పరవాడ, మే 7: ఐదేళ్ల వైసీపీ పాలనకు వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా చరమగీతం పాడాలని జనసేన పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 79వ వార్డు దేశపాత్రునిపాలెం, ఎస్సీ కాలనీ, రావాడ, వెన్నెలపాలెంల్లోని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచకర్లకు అడుగడుగునా మహిళలు హారతులిచ్చి బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రానికి పూర్వవైభవం వస్తుందన్నారు. గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి తనను, బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌కు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ ప్రచారంలో దేశపాత్రునిపాలెం శివారు ఎస్సీ కాలనీకి చెందిన పలువురు మహిళలు వైసీపీ నుంచి జనసేనలోకి చేరారు. జనసేన పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మహిళలతో పాటు నడుపూరి రమణ జనసేనలో చేరారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, టీడీపీ నేతలు పైలా జగన్నాథరావు, మాదంశెట్టి నీలబాబు, వియ్యపు చిన్న, పిల్లా శివకుమార్, మోటూరి సన్యాసినాయుడు, మచ్చ శివకుమార్, పిల్లా శివ, సారిపల్లి జోగినాయుడు, జనసేన నాయకులు అమరపిన్ని జోగినాయుడు, బొండా లీలాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పంచకర్ల రమేశ్‌బాబు



వైసీపీ నుంచి జనసేనలో చేరిన మహిళలతో పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు

యాత, శెట్టిబలిజలకు సముచిత స్థానం

సబ్బవరం: కూటమి ప్రభుత్వంలో యాత, శెట్టిబలిజలకు సముచిత స్థానం ఉంటుందని జనసేన పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. మండలంలోని గొటివాడలో మంగళవారం పెందుర్తి నియోజకవర్గం యాత, శెట్టిబలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పంచకర్ల వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కూటమి విజయానికి అంతా పనిచేయాలని కోరారు. గాజుగ్లాసు గుర్తుపై తనకు, కమలం గుర్తుపై సీఎం రమేశ్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. అంతకుముందు ఆయన్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు వడిసల రమేశ్, కాకర నానాజీ, అంగటి నానీ, టి. శేఖర్, గండి వంశీదీప్, బాబూరావు, వెంకటేశ్వరరావు, సత్యారావు, దొడ్డి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



స్టీల్‌ప్లాంట్ సీజీఎం (వర్క్స్) స్థోభితో సమావేశమైన సీఐటీయూ నాయకులు

ఉక్కు ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలని ధర్నా

ఉక్కుటౌన్‌షిప్, మే 7: స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలంటూ సీఐటీయూ ఉక్కు నాయకులు మంగళవారం ఈడీ (వర్క్స్) కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడు జె.అయోధ్యరాం మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ప్లాంట్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దీంతో చాలామంది బ్యాంకు లోన్‌లను సకాలంలో చెల్లించలేక డీఫాల్టర్లుగా మారుతున్నారన్నారు. ఉక్కు ఉత్పత్తిని పెంచే విధంగా యాజమాన్యం తగిన వనరులు సమకూర్చాలని పేర్కొన్నారు. అనంతరం సీజీఎం (వర్క్స్) స్థోభితో నాయకులు సమావేశమై తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు యు.రామస్వామి, వైటీ దాసు, రాజు, గంగాధర్, రమణ, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

'మోదీ పాలనలో రోడ్డున పడుతున్న కార్మికులు'

కూర్మన్నపాలెం, మే 7: మోదీ పాలనలో దేశంలో ఎన్ని కర్మాగారాలు మూతపడుతుండడం వల్ల వేలాది మంది కార్మికులు రోడ్డున పడుతున్నారని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 1,180వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రత్యక్షంగా సుమారు 16 వేల మంది ఉద్యోగులు, 17 వేల మంది ఒప్పంద కార్మికులతో పాటు పరోక్షంగా లక్షలాది కుటుంబాలు ఉక్కు కర్మాగారంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. ఉక్కును ప్రైవేటీకరిస్తే వీరంతా రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉక్కు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న నాయకులు, తదితరులు



శాంతినగర్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పి.గణబాబు

కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు

తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబు

ఎన్.ఎ.డి.జంక్షన్, మే 7: వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో అట్టడగు స్థాయికి చేరిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏపీ అన్ని విధాల అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలందరికీ మేలు చేకూరుతుందని తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. 52వ వార్డు పరిధి శాంతినగర్, గురజాడనగర్, నేతాజీ కాలనీ, సంజీవయ్యనగర్ ప్రాంతాల్లో మంగళవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం బీసీలు, వెనకబడిన తరగతుల సంక్షేమ పథకాలను రద్దు చేయటమే కాకుండా వారిపై అక్రమ కేసులు బనాయించి అణచివేతకు పాల్పడిందన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయితే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకువస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాల వల్ల కలిగే లబ్ధిని ప్రజలకు వివరిస్తూ కూటమి మేనిఫెస్టో కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర భవిష్యత్తును, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కూటమి అభ్యర్థులను గెలిపించవలసిందిగా గణబాబు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.వాసుదేవరావు, వై.తిరుమలరావు, దాడి పురుషోత్తమ్ రమేశ్, పాల శ్రీను, గణేశ్, సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రావాలి



శ్రీహరిపురంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న గణబాబు తనయుడు మౌర్యసింహ

మల్కాపురం: రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ 'పశ్చిమ' అభ్యర్థి పి.గణబాబు తనయుడు మౌర్యసింహ అన్నారు. శ్రీహరిపురంలోని రెండు గుళ్ల వద్ద జరిగిన అగ్నికుల క్షత్రియుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో ఎంతో అద్భుతంగా ఉందని, సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. తన తండ్రి గణబాబు వల్లే 'పశ్చిమ' ఎంతో అభివృద్ధి చెందిందని, ఆయనను మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. ఎమ్మెల్యేగా గణబాబును, విశాఖ ఎంపీగా శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శీరం ఉమామహేశ్వరి, నాయకులు పి.శ్రీను, కర్రి ఆది, మాతా శ్రీను, తెప్పల సతీశ్, తదితరులు పాల్గొన్నారు.



మాజీ సైనికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు

చంద్రబాబును సీఎంను చేసేందుకు సైనికుల్లా శ్రమించాలి

టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం, మే 7: సైనికుడు రక్షణగా ఉంటే దేశ ప్రజలు సుఖంగా నిద్రపోతారని, నాయకుడు సరైన వాడైతే ప్రజలతో పాటు ఆ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని.. అలాంటి నాయకుడైన చంద్రబాబునాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ సైనికుల్లా శ్రమించాలని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ ఆధ్వర్యంలో మాజీ సైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు అడ్డాగా మార్చి యువత జీవితాలను భ్రష్టు పట్టించిన ఘనత పరదాల నాయకుడు సీఎం జగన్‌ఏ దక్కుతుందని విమర్శించారు. జగన్ పర్యటన ఉందంటే ఆయా ప్రాంతాల్లోని చెట్లను నరికివేయడంతో పాటు చిరు వ్యాపారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క చాన్స్ జగన్‌కు ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ఏమి కోల్పోయిందో అందరికీ తెలిసిందేనని, మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే ప్రజలంతా తమ ఇళ్లు, భూములను కూడా కోల్పోతారని పేర్కొన్నారు. అందువల్ల జగనాసుర పాలనను ప్రజలంతా ఓటుతో అంతమొందించాలని పల్లా శ్రీనివాసరావు కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్ఎస్ విజయరామరాజు, డీవీ అప్పారావు, వి.రాంబాబు, రాజన్ రాజు, మూర్తి, దానయ్య, మాజీ సైనికులు రంగబాబు, గంగరాజు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే ముస్లింలకు మేలు



ముస్లింల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

గాజువాక: తెలుగుదేశం పార్టీ హయాంలోనే ముస్లింలకు మేలు జరిగిందని టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో ముస్లిం సోదరులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అని మతాల వారి పండుగలకు కానుకలను అందించిన ఘనత టీడీపీ అధినేత చంద్రబాబుకే దక్కిందన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు బాబు, రెహమాన్, మదీనా వలీ, ముర్తజా, తదితరులు పాల్గొన్నారు. అలాగే క్రీడాకారులతో జరిగిన సమావేశంలో పల్లా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేసిన సీఎం జగన్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కీడా రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. క్రీడాకారులు బాక్సర్ శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, వెంకటేశ్, వెంకటరెడ్డి, నూకరాజు, భవానీ, తదితరులు పాల్గొన్నారు.

'కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమిదే విజయం'

గాజువాక, మే 7: కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమిదే విజయమని బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. గాజువాక పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు కళాకారులు మంగళవారం బీజేపీలో చేరగా, వారికి పార్టీ కండువాలు వేసి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తుందన్నారు. కళాకారులంతా ప్రజలను చైతన్యవంతుల్ని చేసి రాష్ట్రంలో కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలని కోరారు. నాయకులు పండు, రమేశ్, చిన్నా, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేస్తున్న కరణంరెడ్డి నరసింగరావు


సమావేశంలో మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు


ప్రచారంలో కరపత్రాలు అందిస్తున్న బీజేపీ నేత సునీల్‌కుమార్

జగన్‌కు ఓటువేస్తే భవిష్యత్తు అంధకారం

» నార్త్ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు

కంచరపాలెం, మే 7: ఎన్నికల్లో సీఎం జగన్ నేతృత్వంలోనే అధికార వైసీపీకి మళ్లీ ఓటు వేస్తే రాష్ట్ర భవిష్యత్తు సర్వనాశనమవుతుందని, ఈ స్థితిలో ఎన్నికల్లో ప్రతి ఓటరు ఆలోచించి వ్యవహరించాలని ఉత్తర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. జీవీఎంసీ 55వ వార్డు పరిధి ధర్మానగర్‌లో మంగళవారం భారీ సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విష్ణుకుమార్‌రాజు గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. ఐదేళ్లుగా వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని, అభివృద్ధి జాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయాన్ని ఎదిరించిన వారిపై కేసులు పెట్టి బెదిరించడం వారి నైజంగా మారిందన్నారు. ఇలా కేసులకు ఎవరూ భయపడేది లేదన్నారు. గతంలో ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పుడు ధర్మానగర్‌లో రోడ్లు, సామాజిక భవనాలు, ఇళ్లు నిర్మించి పేదలకు నిస్వార్థం సేవలందించినట్టు వివరించారు. అలాగే, అతలాకుతలమైన ఆంధ్రప్రదేశ్ మళ్లీ గాడిలో పడాలంటే చంద్రబాబు లాంటి అనుభవజ్ఞులు ముఖ్యంత్రికావాలని అన్నారు. వైసీపీకు ఓటు వేస్తే ప్రజలు ఉన్న ఇళ్లను కూడా లాగేసుకుని దోపిడీ చేస్తారన్నారు. ఒక ప్రణాళిక కలిగిన చంద్రబాబును ముఖ్యమంత్రినిచేయడం అత్యావశ్యకమన్నారు. రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కణిత విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి జోగా గోవింద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి ప్రతినిధులు పసుపులేటి ఉషాకిరణ్, నజీర్, బొడ్డేపల్లి రఘు, చంటి, టీడీపీ సీనియర్ నాయకులు జోగా వెంకటరాజు, బింగి రాజురెడ్డి, ఈతలపాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి ఘన నివాళులు

సీతమ్మధార: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా విష్ణుకుమార్‌రాజు సీతమ్మధారలోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే, విష్ణుకుమార్‌రాజుకి మద్దతుగా ఆయన అల్లుడు సునీల్ అగర్వాల్ సీతమ్మధారలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.

మురళీనగర్; గ్రేటర్ 47వవార్డు జయప్రకాష్‌నగర్, తిక్కవానిపాలెం ప్రాంతాల్లో విష్ణుకుమార్‌రాజు అల్లుడు సునీల్ కుమార్ జోరుగా ప్రచారం చేశారు. జయప్రకాష్ నగర్ గ్రామ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ కూటమి అభ్యర్థుల విజయంతో వచ్చే మార్పుని వివరించారు.


సభలో ఆవేదన వ్యక్తంచేస్తున్న కుమ్మరివీధి మహిళలు


మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని

వైసీపీ ఐదేళ్ల పాలనలో మోసపోయాం

» దక్షిణ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ ఎదుట మహిళల ఆవేదన
» ప్రచార సభలో ప్రభుత్వ వైఫల్యాలపై ఏకరువు

జగదాంబ కూడలి, మే 7: దక్షిణ నియోజవర్గంలో వైసీపీ ప్రభుత్వ మోసాలపై మహిళలు గొంతెత్తారు. ఐదేళ్ల మౌనంగా ఉన్నవారు తమ ఆక్రందనను వ్యక్తంచేశారు. ప్రభుత్వ పథకాల్లో కుట్రపూరితంగా వ్యవహరించి కోత విధించిందంటూ ఆరోపించారు. దక్షిణం జనసేన అభ్యర్థి వంశీకృష్ణ ఎన్నికల పర్యటనలో ఆయన దృష్టికి తమకు జరిగిన అన్యాయాన్ని దృష్టికి తెచ్చారు. మంగళవారం గ్రేటర్ 30వ వార్డు కుమ్మరవీధిలో వంశీకృష్ణ ఎన్నికల ప్రచార సభను నిర్వహించారు. ఈనేపథ్యంలో మహిళలు, స్థానికులు వంశీకృష్ణ మాట్లాడుతున్న సందర్భంలో ఓ మహిళ గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో తమకు ఏ లబ్ధి జరగలేదని ఏ కరువు పెట్టారు. ఇళ్ల స్థలాలు కానీ, ఇళ్లు గానీ దక్కలేదని వంశీకి వివరించారు. ప్రస్తుత ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్, కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం ఈ విషయంలో దగా చేశారని ఆరోపించారు, చేయూతలో కరెంట్ బిల్లుల పేరుతో చాలామందికి కోత వేశారన్నారు. అమ్మఒడి చాలామందికి రాలేదని వివరించారు. వైసీపీ వారికే అన్ని పథకాలు, పదవులు కేటాయించినట్టు ఆరోపించారు. మహిళలకు కుట్టుమిషన్లు ఇవ్వలేదన్నారు. స్పందించిన వంశీకృష్ణ అ ర్హులందరికీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాల్లో న్యాయంచేస్తామని హామీ ఇచ్చారు. ఇళ్లు, స్థలాలను మంజూరు చేస్తామన్నారు. కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు. తన గుర్తు గాజుగ్లాసు, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వంశీకృష్ణ ప్రచార ర్యాలీ నిర్వహించారు. టీడీపీ నాయకులు డొకర రమణ, మాజీ కార్పొరేటర్ శేషులత, మహిళా ప్రతినిధి డొకర మౌనిక, సుంకరి అయ్యప్ప, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలి

మహారాణిపేట: కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్య మంత్రిగా చేయాలని బాలకృష్ణ కుమార్తె, ఎంపీ అభ్యర్థి ఎం శ్రీ భరత్ సతీమని తేజస్విని పిలుపునిచ్చారు. 29 వ వార్డులో వంశీకృష్ణతో కలిసి ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈసందర్భంగా తేజస్విని మా ట్లాడుతూ కూటమి మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్6 పథకాలను చేరువచేస్తామన్నారు.శ్రీభరత్‌ను ఎంపీగా గెలిపిస్తే.. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజె క్టులను తీసుకువస్తారన్నారు. విశాఖ ఉక్కును ప్రవేట్‌పరం కాకుండా కాపా డు తారన్నారు. యువతకు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తారన్నారు. ఈకార్యక్ర మంలో వార్డు నాయకులు నారాయణ, గణేష్, బంగార్రాజు, నాయకులు పాల్గొన్నారు.

అధికారం కోసం వైసీపీ అడ్డదారులు

» టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్


రెల్లి సంఘ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీభరత్

మహారాణిపేట, మే 7: ప్రజలను మరోసారి మోసం చేసి అధికారంలోకి రావాలని వైసీపీ చూస్తోందని టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం శ్రీభరత్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో రెల్లి సామాజిక వర్గ సంఘ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రెల్లి కులస్తులకు ఆర్థిక, సామాజికంగా గుర్తింపు టీడీపీతోనే వస్తుందన్నారు. కూటమి గెలవడం ద్వారా విశాఖలో అభివృద్ధితోపాటు సామాజిక అసమానతలు లేకుండా చూస్తామన్నారు. ఈ సమావేశంలో కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ నాయకులు అంబికా కృష్ణ, సీతంరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఐ మాధవికి డాక్టరేట్


ఎంవిఐ మాధవిని సత్కరిస్తున్న డీటీసీ రాజారత్నం, సహోద్యోగులు

మాధవధార, మే 7; విశాఖ రవాణాశాఖ కార్యాలయంలో మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న మాధవికి డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఆమె వాహనాల ఫ్యూయల్ సంబంధిత సబ్జెక్టుపై చేసిన పరిశోధనకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ లభించింది. ఈ నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు ఈ మేరకు కార్యాలయంలో మంగళవారం ఆమెను సన్మానించారు. డీటీసీ జి.సి.రాజారత్నం అభినందనలు తెలిపారు. ఆర్టీఓ రామ్ కుమార్, కార్యాలయ ఏఓ రఘుబాబు, ఎంవీఐలు, సహాయ ఎంవీఐలు, సహోద్యోగులు ఈ అభినందన సభలో ఉన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో జనానికి నష్టం

» టీడీపీ సీనియర్ నాయకుడు అయ్యన్నపాత్రుడు ధ్వజం


ఆధారాలు చూపుతున్న అయ్యన్నపాత్రుడు

మహారాణిపేట, మే 7: ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని టీడీపీ నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి, ఆపార్టీ సీనియర్ నాయకుడు చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. ఈస్థితిలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఆలోచనతో ఓటు వేసి జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సీపట్నంలో ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో అనుచితంగా వ్యహరిస్తున్న సంబంధిత ఆర్‌డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమంతు జయరాంపై చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తాను పోస్టల్ బ్యాలెట్‌ల ఓటింగ్‌లో ఆర్వో వ్య వహరించిన తీరుపైఎలక్షన్ కమిషనర్ మీనాకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఆర్వో ఓటింగ్ ఏజెంట్ల కు సంబంధించి పత్రాలపై ఆర్ఓ సంతకాలు లేకుండా ఇచ్చారన్నారు. ఈ విషయం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మీనాకు ఫిర్యాదు చేయగా, వెం టనే ఆయన స్పందించి ఆర్వోను మం ద లించినట్టు చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ పాల్గొన్నారు.

రోడ్డుపై కూలిన చెట్టు.. తప్పిన ప్రమాదం

సీతమ్మధార, మే 7: సత్యం జం క్షన్ నుంచి బుల్ల య్య కళాశాలకు వెళ్లే ప్రధాన రహదారిలో డివైడర్ పక్కన గల చెట్టు మం గళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా రోడ్డుపై కూలిపోయింది. చెట్టు పడే సమయానికి సరిగ్గా రెండు కార్లు ప్రయాణిస్తున్నా అవి ఘటనా స్థలానికి ముందు వెనుక ఉండటంతో ఏమీ జరగలేదు. అయితే, రాకపోకలకు అంతరాయం కలిగింది.

వైసీపీ గెలుపే లక్ష్యం కావాలి

» పార్టీ శ్రేణులకు కేకే రాజు పిలుపు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కేకే రాజు

సీతమ్మధార, మే 7 : రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి వైసీపీ గెలుపునకు కృషి చేయాలని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు కోరారు. ఈ మేరకు మంగళవారం పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ఆరు రోజులు మాత్రమే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పరంగా గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిచే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, నాయకులు వుడా రవి, జీవీ రవిరాజు, భరణికాన రామారావు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

'అల్లూరి'కి కేకే రాజు నివాళి

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, ఉత్తరం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు సీతమ్మధారలోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.


యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో కేకే రాజుకు సన్మానం

యాదవులకు పెద్దపీట

మాధవధార; వైసీపీ సర్కారులో యాదవులకు సముచిత స్థానం కల్పించినట్టు ఉత్తర వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు పేర్కొన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి యాదవులతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇలా అన్ని వర్గాలకు సమన్యాయం చేశారన్నారు. మురళీనగర్ బిర్లా జంక్షన్‌లోని కేరళ కళా కేంద్రంలో మంగళవారం రాత్రి జరిగిన యాదవ కులస్థుల ఆత్మీయ సమావేశంలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. యాదవ కులపెద్ద భరణికాన.రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, నాయకులు లక్ష్మీపార్వతి. మాజీ ఎమ్మెల్యే పిన్నింటి.వరలక్ష్మి, మేయరు గొలగాని.హరివెంకటకుమారి, కార్పొరేటర్లు చల్లా.రజని, సారిపల్లి.గోవింద్, ఆర్.జగన్నాథం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

సజావుగా హోమ్ ఓటింగ్


వన్‌టౌన్‌లో ఓటర్ల వద్దకు వెళ్తున్న అధికారులు, సిబ్బంది


ఉత్తరంలో పోలింగ్ సమ గ్రితో ఇళ్లకు వెళ్తున్న ఎన్నికల సిబ్బంది


ఓటు వేసిన అనంతరం ఇంక్ మార్కు వేస్తున్న దృశ్యం

సీతమ్మధార, మే 7: హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని ఉత్తర నియోజకవర్గ రిటర్నింగ్ అధి కారి డి.అఖిల మంగళవారం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్తరంలో హోమ్ ఓటింగ్ ఓటర్లు 249 మంది ఉండగా, వారికి కోసం ప్రత్యేకంగా 12 టీమ్‌లను ఏర్పాటు చేశారు. సీనియర్ సిటిజన్స్ 199 మంది, 50 మంది దివ్యంగులు ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకున్నారు. పోలీసు బందోబస్తు మధ్య ఈ ప్ర క్రియ పూర్తి చేయించారు. ఓట్లను కవర్‌లో సీల్ చేసి బాక్స్‌లో వేయించారు. అనంతరం ఓటు వేసిన వారికి ఇంక్‌మార్కు వేశారు. సీతమ్మధారలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో పోలీసులు ఓటింగ్‌కు వీలుగా రిటర్నింగ్ అధికారి డి.అఖిల సమక్షంలో రెండు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈనెల 13న ఎన్నికల బందోబస్తు వెళ్లాల్సి ఉన్నందున వీరికి బ్యాలెట్ ఓటింగ్ వేసేందుకు అవకాశం కల్పించారు. 394 మంది పోలీసులకు ఓటు వేయనున్నట్లు అసిస్టెంట్ ఆర్వో, తహసీల్దార్ శ్రీరామమూర్తి తెలిపారు.

దక్షిణ నియోజకవర్గంలో..

జగదాంబ కూడలి: ఎన్నికల కమిషన్ తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన హోమ్ ఓటింగ్ ప్రక్రియ దక్షిణ నియోజకవర్గం పరిధిలో మంగళవారం సజావుగా జరిగింది. గ్రేటర్ 30వ వార్డు కుమ్మరవీధిపరిధిలో మధ్యాహ్నం 85 ఏళ్లుదాటిన వారు ముగ్గురు, దివ్యాంగ ఓటరు ఒకరు ఇళ్ల వద్ద ఓటు హక్కును వినియోగించుకున్నారు. వార్డు పరిధిలో 9 మంది వరకు వృద్ధులు, దివ్యాంగులు (40శాతం వైకల్యం) ఓటు హక్కు కలిగిఉన్నట్లు ఆర్వో తెలిపారు.

మహారాణిపేట: దక్షిణ నియోజకవర్గంలో హోమ్ ఓటింగ్‌లో 120 పాల్గొన్నట్లు నియోజకవర్గర రిటర్నింగ్ అధికారి తెలిపారు. హోమ్ ఓటింగ్‌ను మంగళవారం నిర్వహించారు.

అక్కయ్యపాలెం ప్రాంతంలో..

అక్కయ్యపాలెం: వయోవృద్ధులు, బెడ్ పేషెంట్లు, వికలాంగులు ఇళ్ల వద్దనే మంగళవారం ఓటు వేశారు. ఈ మేరకు అక్కయ్యపాలెం, ఎన్‌జీజీఓస్ కాలనీ, తాటిచెట్లపాలెం, రైల్వేన్యూకాలనీ తదితర ప్రాంతాల్లోని ఓటర్ల ఇళ్ల వద్దకే ఎన్నికల అధికారులు, బీఎల్వోలు, పోలీసులు, వీడియోగ్రాఫర్, ఫొటోగ్రాఫర్లు వెళ్లి కుటుంబ సమక్షంలో బ్యాలెట్ బాక్సులో ఓట్లు వేయించారు.

చందనోత్సవం టికెట్ల మాయాజాలం

... 5వ పేజీ తరువాయి

దర్శనాల కోసం రూ.300, రూ.1,000, రూ.1,500 విలువైన టికెట్లు ముద్రించారు. ఇవికాకుండా ఉచిత దర్శనాలు ఉంటాయి. ఈ టికెట్లను బ్యాంకుల్లో విక్రయిస్తున్నారు. ఈ నెల 4వ తేదీన ప్రారంభించి, 8వ తేదీతో ముగిస్తామని ప్రకటించారు. వీటిలో రూ.1,500 విలువైన టికెట్లు రోజుకు 300 చొప్పున ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. ఇప్పటివరకు 1,200 టికెట్లు మాత్రమే అమ్మారు. కానీ 4,500 ముద్రించారు. చివరిరోజైన బుధవారం మరో 300 టికెట్లు ఆన్‌లైన్‌లో ఇస్తారు. అంటే ఆన్‌లైన్‌లో 1,500 టికెట్లు అమ్మి మిగిలిన మూడు వేల టికెట్లు రిజర్వ్‌లో ఉంచారు. ఎవరైనా ఈ టికెట్లు కావాలనుకుంటే లేఖలు సమర్పించాలని, ఒక లేఖపై నాలుగు మాత్రమే ఇస్తామని ప్రకటించారు. దీంతో చాలామంది నగర ప్రముఖులు, దాతలు, వ్యాపారులు, అధికారులు ఈఓ కార్యాలయంలో లేఖలు సమర్పించారు. కానీ అత్యధికులకు ఇప్పటివరకూ ఎటువంటి సమాచారం లేదు. ఆ లేఖలను కలెక్టర్‌కు పంపుతామని, వాటిలో ఎన్నింటికి ఆమోదం లభిస్తే...వారికే టికెట్లు ఇస్తామని దేవస్థానం అధికారులు చెబుతున్నారు. ఈ టికెట్ల విక్రయంలో కలెక్టర్ పాత్ర ఏమిటి? ఎందుకు? అనేది వెల్లడించడం లేదు. గత ఏడాదీ ఇలాగే చేశారు. స్వామి వారికి నిత్యం పూజలు, దానాలు చేసే వారికి కూడా టికెట్లు ఇవ్వడం లేదు. వారికి నచ్చిన వారికి ఈ టికెట్లు అమ్ముకుంటున్నారు. గత ఏడాది కూడా ఈ విషయం నిరూపితమైంది. వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ ఏడాది కూడా అదే ధోరణితో ఉన్నారు. ఎవరికి ఇస్తారో మరి. ఈసారి ప్రొటోకాల్ లేదు కాబట్టి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, చైర్మన్లు ఇలాంటి వారిని నెత్తిన పెట్టుకోవలసిన అవసరం లేదు. కానీ వారి కోసమే ఈ టికెట్లు పక్కన పెట్టారని ప్రచారం జరుగుతోంది. నిజంగా అధికారులకు చిత్తశుద్ధి ఉంటే... ఎవరికి ఎన్ని టికెట్లు ఇచ్చారో వివరాలు వెల్లడించాలని, వెబ్‌సైట్‌లో పేర్లు పెట్టాలని నగర ప్రముఖులు డిమాండ్ చేస్తున్నారు.

శాశ్వత దాతలకూ రిక్తహస్తాలు

దేవస్థానానికి లక్ష రూపాయల విరాళం ఇస్తే చందనోత్సవం రోజున శీఘ్ర దర్శనం చేసుకోవడానికి అనుమతి ఇచ్చేవారు. ఆ తరువాత అలా విరాళాలు ఇచ్చేవారికి పదేళ్ల మాత్రమే ఆ సౌకర్యం అని గడువు పెట్టారు. కరోనా సమయంలో రెండేళ్ల దర్శనాలు కల్పించలేదు. ఆ దాతలంతా తమకు ఆ రెండేళ్ల అదనంగా ఇవ్వాలని కోరుతున్నారు. అలా ఇవ్వలేకపోతే రూ.1,500 విలువైన టికెట్లు అయినా కేటాయించాలని అభ్యర్థిస్తున్నారు. ఇలా లేఖలు సమర్పించిన వారికి దేవస్థానం నుంచి ఇప్పటి వరకూ సమాధానం లేదు. తమకు నచ్చినవారికి మాత్రమే శీఘ్ర దర్శనాలు చేయిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లాలో 70 శాతం హోం ఓటింగ్

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 85 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులు ఇళ్ల నుంచి ఓటు వేసే ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1404మంది ఓటర్లు ఉండగా తొలిరోజు 980మంది ఓటు హక్కు విని యోగించుకున్నారు. ఇప్పటి వరకు పోలింగ్ రోజున సమీపంలో బూత్ కు వెళ్లేందుకు అనేక వ్యయప్రయాసలకు గురయ్యే దివ్యాంగులు, వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేశారు. ఇందుకు ప్రతి నియోజకవర్గంలో రూట్‌ల వారీగా ఏడుగురి సభ్యులతో కూడిన బృందం పాల్గొన్నారు. బుధ, గురువారం కూడా హోం ఓటింగ్ కొనసాగనున్నది.


తాటిచెట్లపాలెంలో దివ్యాంగుడితో ఓటు వేస్తున్న ఉద్యోగులు

జనం జంప్

... 5వ పేజీ తరువాయి

బాధ్యత అప్పగించిన నేతలకు పంపించడం కనిపించింది.

సభ మధ్యలోనే వెనుతిరిగిపోతున్న మహిళలను సీఎం ప్రసంగం ముగియకుండానే ఎందుకు వెళ్లిపోతున్నారని ఆరా తీస్తే 'మాకు ఇచ్చిన రూ.300కి మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి ఏడు గంటలు వరకూ ఇక్కడే ఉండిపోవాలా? ఇంట్లో పనులేవీ ఉండవా?' అంటూ ఎదురు ప్రశ్నించారు. సీఎం తన ప్రసంగంలో ఉత్తరాంధ్రకు నాలుగు మెడికల్ కాలేజీలు ఇచ్చామని, భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, నాలుగుచోట్ల కొత్తగా పోర్టులు, ఫిష్ జోన్‌లు నిర్మిస్తున్నామని, నాడు-నేడులో భాగంగా పాఠశాలలు, ఆస్పత్రుల రూపురేఖలు మార్చేశామని, రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు ఏర్పాటుచేయడంతోపాటు వలంటీర్ ద్వారా ప్రజల వద్దకే పథకాలను పంపిస్తున్నామని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామని...అంటూ ప్రసంగం ఆసాంతం తన గొప్పలు చెప్పుకోవడానికే పరిమితమయ్యారు

ఎమ్మెల్యే నాగిరెడ్డి పేరెత్తని ముఖ్యమంత్రి

గాజువాకలో మంగళవారం జరిగిన సభలో స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పేరును ముఖ్యమంత్రి జగన్ ఎక్కడా ప్రస్తావించకుండానే సభను ముగించేశారు. ఎంపీ అభ్యర్థిని బొత్స ఝాన్సీ కూడా నాగిరెడ్డి పేరు ప్రస్తావించలేదు. ముఖ్యమంత్రి, ఎంపీ అభ్యర్థినీ ఇద్దరూ కనీసం మాటమాత్రంగానైనా ఎమ్మెల్యే నాగిరెడ్డి పేరు ప్రస్తావించకపోవడం వైసీపీ నేతల్లో చర్చనీయాంశమైంది. గాజువాక వచ్చిన సీఎం జగన్ కనీసం టికెట్ ఇవ్వకుండా పక్కనపెట్టేశాననే సానుభూతితోనైనా ఎమ్మెల్యే పేరు ప్రస్తావించాలని, అలా చేయకపోవడం తమకు బాధ కలిగించిందంటూ నాగిరెడ్డి అభిమానులు ఆవేదన వ్యక్తంచేశారు.

స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణ నా వల్లే ఆగింది

... 5వ పేజీ తరువాయి

నగరానికి వచ్చిన జగన్ కనీసం ఆ విషయాన్ని పట్టించుకోకపోగా, దీక్షా శిబిరాన్ని సందర్శించిన పాపాన పోలేదు. కార్మిక సంఘాల నేతలు సీఎం జగన్‌ను కలిసేందుకు చాలాసార్లు యత్నించినా కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. స్టీల్‌ప్లాంటు ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లు 50 వేలకు పైగా ఉండడంతో ఉక్కు కార్మిక సంఘాల నాయకులను వైసీపీ నాయకులు గత నెల 21న నగరానికి వచ్చిన జగన్ వద్దకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పరిష్కరించదగిన పలు సమస్యలను కార్మిక సంఘ నాయకులు ప్రస్తావించారు. విజయనగరం జిల్లా గర్భాంలో మాంగనీస్ గనులను, పక్కనే సారిపల్లిలో ఇసుక గనుల లీజు కాలం ముగిసిపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటిని రెన్యువల్ చేయడం లేదని, వాటిని త్వరగా రెన్యువల్ చేయాలని కోరారు. దానికి సీఎం దిమ్మతిరిగే విశ్లేషణ ఇచ్చారు. 'నాకు సిమెంట్ ప్లాంటు ఉంది. అందులో జిప్సం 0.5 శాతం నుంచి 1 శాతం వాడతాను. అలాగే మీరు స్టీల్ తయారీలో ఐరన్‌ఓర్ 98 శాతం వాడుతూ, మిగిలిన ముడి పదార్థాలు 2 శాతం వాడతారు. కాబట్టి మీరు ఐరన్‌ఓర్ గనులపై దృష్టిపెట్టండి. వీటి సంగతి మరిచిపోండి' అంటూ సమాధానం ఇచ్చారు. అంటే వాటిని రెన్యువల్ చేయలేమని పరోక్షంగా స్పష్టంచేశారు.

బొగ్గు కొరత వల్ల తాము ప్రతి నెలా రూ.80 కోట్ల నుంచి రూ.90 కోట్ల విద్యుత్ వినియోగిస్తున్నామని, అందుకు ఏ నెలకు ఆ నెల చెల్లించాలని ఈపీడీసీఎల్ నోటీసులు ఇస్తూ ఒత్తిడి పెడుతోందని, వాటిని వాయిదాలో చెల్లించడానికి అనుమతించాలని ఉక్కు నాయకులు కోరారు. దానికి కూడా సీఎం నిరాకరించారు. 'డిస్కమ్‌లకు లక్ష కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయి. మీరు కాకపోతే బిల్లులు సకాలంలో ఇంకెవరు కడతారు?' అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నాయని, ఈ నెల 50 శాతం జీతాలే ఇచ్చారని, సంస్థ నష్టాల్లో ఉందని నాయకులు వివరించగా, సీఎం జగన్...స్టీల్ ప్లాంటు నష్టాల్లో ఉందా? అంటూ రెండు, మూడుసార్లు రెట్టించి అడిగారు. దాంతో నాయకులు అవాక్కయ్యారు. 2020-21 ఆర్థిక సంవత్సరం తరువాత వరుసగా నష్టాలు వస్తున్నాయని, ఇప్పటికి రూ.6 వేల కోట్ల నష్టాల్లో ఉంటే....ఆ విషయమే తెలియదన్నట్టుగా ముఖ్యమంత్రి మాట్లాడడం కార్మిక సంఘాల నాయకులు జీర్ణించుకోలేకపోయారు.

కానీ ఆ విషయాన్ని పూర్తిగా మరిచిపోయినట్టు గాజువాకలో జరిగిన ప్రచార సభలో సీఎం జగన్ మాట్లాడడం స్టీల్‌ప్లాంటు కార్మిక సంఘాల నేతలు, ఉద్యోగులను విస్మయానికి గురిచేసింది. అదేవిధంగా గంగవరం పోర్టులో నిర్వాసిత కార్మికుల సమ్మె కారణంగా ప్రస్తుతం స్టీల్‌ప్లాంటుకు ముడి పదార్థాలు అందని పరిస్థితి ఏర్పడింది. దాంతో ఉత్పత్తి పడిపోయి, కర్మాగారం మరింత నష్టాల్లోకి వెళ్లింది. గత నెల రోజులుగా ఈ సమస్య ఉన్నా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కనీసం పట్టించుకోలేదు. ఆ సమస్య పరిష్కారానికి ఎటువంటి చొరవా తీసుకోలేదు.

విదేశీ విద్య...మిథ్య!

... 5వ పేజీ తరువాయి

చేరేందుకు అప్పట్లో అవకాశం కల్పించగా, వైసీపీ సర్కార్ ప్రత్యేకంగా పేర్కొన్న 21 సబ్జెక్టుల్లో మాత్రమే ఉన్నత విద్యకు అవకా శాన్ని కల్పించింది. దీనివల్ల మరింతమంది విద్యార్థులు అనర్హులుగా మారిపో యారు. విద్యార్థి పూర్తిచేసిన కోర్సులో అన్నింటా కలిపి 60 శాతం మార్కులు రావాలని, అంతకంటే తక్కువ ఉంటే పథకానికి అనర్హులుగా ప్రకటించింది. ఇది కూడా విద్యార్థుల సంఖ్యను తగ్గించే ఎత్తుగడలో భాగమేనని పలువురు పేర్కొన్నారు. విదేశాల్లో ఎంబీబీఎస్ చేసే విద్యార్థులు నీట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించాలన్నది మరో నిబంధన. అయితే నీట్‌లో మంచి ర్యాంకు వస్తే దేశంలోనే ఎంబీబీఎస్ పూర్తిచేస్తామని, ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం ఏమిటని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ తరహా నిబంధనలు పథకానికి దూరం చేయడానికేనని పేర్కొంటున్నారు.

రెండేళ్లలో 29 మందికే

గత రెండేళ్లుగా పథకాన్ని అమలు చేస్తుండగా జిల్లాలో కేవలం 29 మందికి మాత్రమే ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. 2022-23 విద్యా సంవత్సరంలో 19 మందికి, 2023-24 విద్యా సంవత్సరంలో పది మందికి మాత్రమే పథకం వర్తించింది. అదే టీడీపీ ప్రభుత్వ హయాంలో 238 మంది విద్యార్థులు విదేశీ విద్యా దీవెన పథకంలో భాగంగా రూ.22.89 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందుకున్నారు.

51వ వార్డులో నీటి సరఫరా బంద్


కుళాయి నుంచి రాని నీరు

మురళీనగర్, మే 7; మాధవధార ఉడాకాలనీ పరిసర ప్రాంతాలు సహా 51వవార్డులో పలు ప్రాంతాలకు నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీనిపై సంప్రదిస్తే.. సంబంధిత జీవీఎంసీ అధికారులనుంచి స్పష్టమైన సమాధానం రావడంలేదు. జీవీఎంసీ తప్పిదమని ఎన్‌సీవీ... కాదని జీవీఎంసీ ఏఈలు మాట దాటవేస్తున్నారు. పక్కపక్క వీధుల్లో కొన్ని ఇళ్లకు అందుతున్న నీరు మరోచోట నివాసితులకు సరఫరా కావడంలేదు. దీంతో ప్రైవేట్ ట్యాంకర్లతో నీటిని కొని తెచ్చుకుని అవసరాలు తీర్చుకుంటున్నారు.



పాండ్రంగిలో అల్లూరి విగ్రహం వద్ద నివాళి

విప్లవ జ్యోతి అల్లూరికి నివాళి

భీమునిపట్నం, మే 7 : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరించుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో వున్న ఆయన విగ్రహానికి ఎంపీడీవో జానకి మంగళవారం పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే ఎంపీపీ దంతులూరి వెంకట శివ సూర్యనారాయణరాజు (వాసురాజు) కూడా అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస : స్థానిక సీపీఐ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి నిర్వహించారు. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సీపీఐ నాయకుడు అల్లు బాబూరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

వెంకోజీపాలెం : ఏయూలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సభ నిర్వహించారు. వీసీ ప్రసాదరెడ్డి ఏయూ ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాళ్లు, డీన్లు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

పద్మనాభం : పాండ్రంగిలోనూ అల్లూరి వర్ధంతి సభ నిర్వహించారు. మాజీ మంత్రి అప్పలనరసింహరాజు సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మహంతి శ్రీను, నాయకులు వెంకటరావు, సంతోష్, రమణ, టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి శేఖర్, సత్యం, శ్రీను, రామకృష్ణ, సూరిబాబు పాల్గొన్నారు.

చందనోత్సవం ఏర్పాట్లుపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష

వెంకోజీపాలెం, మే 7 : వరాహలక్ష్మీనరసింహస్వామి చందనోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో అదనపు కమిషనర్ విశ్వనాథన్, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. కొండపైన, దిగువన మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసి, నిరంతరం నీరు అందేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశాలతో పాటు స్వామివారి దర్శన మార్గాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణకు మూడు షిఫ్టుల్లో సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు.

కాకర రమణకు టీడీపీతో సంబంధం లేదు : కోరాడ

భీమునిపట్నం (రూరల్), మే 7 : వైసీపీ నాయకుడు కాకర వెంకటరమణ తాను టీడీపీతో చేరినట్టు ప్రచారం చేసుకుంటున్నారని, అతనికి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని టీడీపీ భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జి కోరాడ రాజబాబు తెలిపారు. మంగళవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. అవకాశవాద రాజకీయాలు చేస్తున్న రమణ ఇంతవరకు వైసీపీలో ఉండి, టీడీపీకి దగ్గర కావాలని చూస్తున్నారు తప్ప అతనికి వల్ల పార్టీకి ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఇంతవరకు టీడీపీలో ప్రాథమిక సభ్యత్వం కూడా తీసుకోలేదని చెప్పారు. ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు గుర్తించాలని ఆయన కోరారు.

ఘనంగా ఠాగూర్ జయంతి

వెంకోజీపాలెం, మే 7 : ఏయూలో మంగళవారం విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి ఘనంగా నిర్వహించారు. లా కళాశాల వద్ద ఉన్న ఠాగూర్ విగ్రహానికి వీసీ ప్రసాదరెడ్డి పూలమాల వేసి అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య విజయలక్ష్మి, ఆచార్యులు, డీన్లు, పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి :** వెంకటేశ్వర.
- **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 22, వంకాయలు (తెలుపు) 14, వంకాయలు (నలుపు) 14, బెండకాయలు 26, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 34, బీరకాయలు 42, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 34, క్యాబేజీ 22, క్యారేట్ 30, దొండకాయలు 28, బంగాళా దుంపలు 27, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 36, అల్లం (పాతది) 140, బరబటి 32, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 32, దోస కాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 46, కీరదోస 30, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 42, చిలగడదుంపలు 38, కంద 60, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	475
విజయనగరం	479
శ్రీకాకుళం	479

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	133
ఫారం ధర	--	153
విత్ స్కిన్	--	276
స్కిన్‌లెస్	--	286

మరికొన్ని సిటీ వార్తలు పేజీ IIIలో..



గంటాను సన్మానించిన మజ్జివలస గ్రామస్థులు



ప్రచారంలో గంటాతో కలిసి పాల్గొన్న సినీ నటి, బీజేపీ నాయకురాలు నమిత



గంటాకు ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

జగన్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి : గంటా

భీమునిపట్నం (రూరల్), మే 7 : వైసీపీ పాలన పట్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన అమనాం, మజ్జిపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా మంది ప్రజలు ఎందుకు వైసీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామా అని బాధ పడుతున్నారని, వారంతా చంద్రబాబు నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఎంతో ముందుచూపు ఉన్న చంద్రబాబు పాలనా దక్షుడిగా పేరు పొందారని,ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలంతా నమ్ముతున్నారని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్‌లో కూడా చాలామంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఓటు ద్వారా తమ నిరసన తెలియజేసినట్లుగా అన్ని ప్రాంతాల నుంచి సమాచారం వస్తోందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక భీమిలి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. పట్టణం పర్యాటకంగా, వ్యవసాయపరంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గంగా ఉన్న భీమిలి అభివృద్ధిలో కూడా అన్ని నియోజకవర్గాల కంటే ముందుండేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో గత ఐదేళ్లుగా ఏ సామాజికవర్గానికి కూడా న్యాయం జరగలేదని, వారంతా టీడీపీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, మండల పార్టీ అధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

కూటమికి ఓటు వేయండి : సినీ నటి నమిత

ఎన్నికల ప్రచారంలో భాగంగా మజ్జివలస సభలో సినీ నటి నమిత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన భర్తది విశాఖ అని, తాను ఇక్కడి కోడలునని చెప్పారు. అభివృద్ధి జరగాలంటే కూటమికి ఓటు వేయాలని కోరారు.

పద్మనాభం : మండలంలోని కృష్ణాపురం గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు గంటా శ్రీనివాసరావు, శ్రీభరత్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్. అచ్చింనాయుడు, ఎం. అప్పలనాయుడు (అన్నమయ్య), పైడినాయుడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీను, రామసూరప్పడు, ఎం. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది : కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గంటా రవితేజ అన్నారు.మంగళవారం ఆయన పీఎంపాలెం ఆర్‌హెచ్ కాలనీలో ఆరో వార్డు నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. చంద్రబాబుకు ఆదాయం సృష్టించడం తెలుసని, 20 ఏళ్ల తరువాత ఎలా ఉండాలో ఇప్పుడే డిజైన్ చేయగల విజనరీ లీడర్ అని చెప్పారు. కాగా ఆర్ హెచ్ కాలనీకి చెందిన పలువురు రవితేజ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి ఆయన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయ కులు జీవన్, దాసరి శ్రీనివాస్, గరె గురునాథ్, రెడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గంటాను కలిసిన కొయ్యప్రసాదరెడ్డి

విశాఖపట్నం : ఏపీటీఎస్ మాజీ ఛైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి మంగళవారం గంటా శ్రీనివాసరావును ఎంవీపీ కాలనీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించుకున్నారు.



లక్ష్మీపురం గ్రామంలో చేపట్టిన ఊరేగింపులో ఎమ్మెల్యే అవంతి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు



మజ్జివలసలో అమ్మవారికి పూజలు



మజ్జివలస ప్రచార సభలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

అందుబాటులో ఉంటా..సమస్యలు పరిష్కరిస్తా

భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి

భీమునిపట్నం (రూరల్), మే 7 : వైసీపీ పాలనతోనే మహిళలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మజ్జివలస, లక్ష్మీపురం, సింగనబంద, మజ్జిపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ పాలనలో మహిళా సాధికారిత సాధించామని, మహిళలకు పదవుల్లో రిజర్వేషన్లు కల్పించి వారిని ఉన్నత స్థానాల్లో నిలబెట్టామని చెప్పారు. తాను ఎమ్మెల్యే అయితే నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అధికారం కోసం ప్రతిపక్షాలు చెప్పే మాయ మాటలు నమ్మొద్దన్నారు. పింఛన్‌దారుల ఇబ్బందులకు చంద్రబాబు కారణమని ఆరోపించారు. ప్రజల ముంగిటకు సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందించేందుకు ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు దక్కుతుందన్నారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే విశాఖ పరిపాలనా రాజధాని అవుతుందని, తద్వారా ఉత్తరాంధ్ర అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. జగన్ అమలు చేస్తున్న పథకాలను చూసి ఏపీ మరో శ్రీలంక అవుతుందన్న చంద్రబాబు, అంతకంటే ఎక్కువ హామీలు ఇచ్చారని, వాటిని ఎలా అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు అంతా మంచే జరిగిందని, మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కొనసాగిస్తామన్నారు. 2009, 2019 ఎన్నికల్లో తనను రెండుసార్లు భీమిలి ప్రజలు ఎంతో అభిమానంతో ఆదరించారని, ఐదేళ్ల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించానని చెప్పారు. అర్హులందరికీ పథకాలు అందించాలన్న తపన పడే జగన్ కావాలో.. పింఛన్ల కోసం వృద్ధులను బ్యాంకుల చుట్టూ తిప్పే చంద్రబాబు కావాలో ప్రజలే నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. మీకు మంచి జరిగిందని భావిస్తే తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జగన్ చేసిన మంచి పనుల వల్ల తాము ఎక్కడికి ప్రచారానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అంతకముందు మజ్జివలస, లక్ష్మీపురంలో భారీ ఊరేగింపు చేపట్టారు. మహిళలు హారతులు పట్టి స్వాగతించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ప్రసాదరాజు, బంగారునాయుడు, సర్పంచులు, పాల్గొన్నారు.



ఎంవీపీ కాలనీలో జరిగిన ప్రచారంలో పాల్గొన్న ఎంవీవీ సత్యనారాయణ

వచ్చే ఎన్నికల్లో వైసీపీదే విజయం

తూర్పు అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ

ఎంవీపీ కాలనీ, మే 7 : ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేనని తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన పదిహేడో వార్డు పరిధిలోని ఎంవీపీ కాలనీ ఒకటో సెక్టరు పరిసర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తే విశాఖ నుంచే జగన్ పరిపాలన సాగిస్తారని చెప్పారు.తూర్పులో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను గెలిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటరు గేదెల లావణ్య నాగరాజు, జేసీఏ కన్వీనర్ పీలా ప్రేమ్‌కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

వెంకోజీపాలెం : తూర్పు నియోజకవర్గంలో ఎంవీవీ సత్యనారాయణను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి ముళ్లపూడి నాగజ్యోతి, తనయుడు ముళ్లపూడి శరత్ 15, 16 వార్డుల్లో ప్రచారం చేశారు.పాత వెంకోజీపాలెం, హెచ్‌బీ కాలనీ ప్రాంతాల్లో గడపగడపకు వెళ్లి వైసీపీ సంక్షేమ పథకాలను వివరించారు. ఎంపీగా ఎన్నో సంక్షేమ పథకాలను, నిధులను మంజూరు చేయించారని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాల అమలుకు తోడ్పడుతారని చెప్పారు. కార్యక్రమంలో 15, 16 వార్డుల కార్పొరేటర్లు అప్పారి శ్రీవిద్య, మొల్లి లక్ష్మి,అప్పారి గిరిబాబు, పీల వెంకట పరదేశినాయుడు, సీహెచ్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



16వ వార్డులో ప్రచారం చేస్తున్న నాగజ్యోతి

అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, మే 7 : గంధం అమావాస్య పురస్కరించుకుని అప్పన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఏటా చందనోత్సవం ముందు వచ్చే చైత్రమాస బహుళపక్ష అమావాస్యను గ్రామీణులు గంధం అమావాస్యగా పిలుస్తారు. ఈమేరకు మంగళవారం వేకువజాము నుంచే శ్రీకాకుళం, విజయనగరం, రాయగడ, బరంపురం, తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. తొలుత వరాహ పుష్కరిణిలో స్నానాలు ఆచరించి, కోలలు వెలిగించి స్వామిని గ్రామీణ పదాలతో గరిడీ బృందాలు భజనలు చేస్తూ కీర్తనలు ఆలపించారు. అనంతరం పుష్కరిణి ఒడ్డున నైవేద్యాలు పెట్టి నివేదన చేశారు. రాత్రంతా జాగరణ చేసి మెట్లమార్గంలో కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో సింహగిరి పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది.



పుష్కరిణిలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

చందనోత్సవంలో బాలలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

సింహాచలం, మే 7 : వరాహలక్ష్మీనృసింహస్వామి నిజరూప దర్శనానికి వచ్చే బాలల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు దేవస్థానం అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన సింహగిరిపై దేవస్థానం కాటేజీలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంటి పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పిల్లలకు బిస్కెట్లు, వేడి పాలు సరఫరా చేయాలని చెప్పారు.

టెన్త్ విద్యార్థినికి వాకర్స్ సన్మానం

భీమునిపట్నం, మే 7 : పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన మైలపల్లి రిషితశ్రీని సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ సభ్యులు అభినందించారు. మంగళవారం గుప్తావీధిలోని సాయి సదనంలో సా అధ్యక్షుడు కోట మల్లికార్జునరావు అధ్యక్షతన రిషితశ్రీ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రిషితశ్రీ 595 మార్కులు పొంది పట్టణానికి, తల్లిదండ్రులకు ఎంతో పేరు తీసుకువచ్చిందన్నారు. ఈమేరకు ఆయన బాలికను ఘనంగా సన్మానించి, రూ. 25 వేల నగదు బహుమతి ఇచ్చారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి అప్పలనాయుడు, కోశాధికారి బొండా బాలాజీ, లక్ష్మణరావు, పాల్గొన్నారు.





పెదవాల్తేరు, మద్దిలపాలెంలో టీడీపీలో చేరిన వారితో వెలగపూడి రామకృష్ణబాబు, ప్రతాప్ రుద్ర

'సూపర్ సిక్స్'తో పేదలకు భరోసా

తూర్పు కూటమి అభ్యర్థి వెలగపూడి

మద్దిలపాలెం, మే 7 : చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేదలకు పూర్తి భరోసా కల్పిస్తాయని తూర్పు కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. 22వ వార్డు సిద్ధార్థ నగర్‌లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎంపీని, తనను గెలిపించాలని అభ్యర్థించారు. వైసీపీ రాక్షస పాలన అంతమొందించి చంద్రబాబు పాలనకు ఆహ్వానం పలకాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొట్టా వెంకటరమణ, ఒమ్మి అప్పారావు. దువ్వి స్వామి, జనసేన నాయకులు పాల్గొన్నారు. కాగా 23వ వార్డుకు చెందిన పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వారికి వెలగపూడి తన క్యాంపు కార్యాలయంలో కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లుగా వైసీపీలో ఉన్నా గుర్తింపు లేదన్నారు. ఎన్నికల్లో వెలగపూడి విజయానికి పనిచేస్తామని చెప్పారు. వెలగపూడి మాట్లాడుతూ 13న ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటేసి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అక్కరమాని వెంకటరావు, గొలగాని పురుషోత్తం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు : జీవీఎంసీ 19, 16వ వార్డుకు చెందిన పలువురు యువకులు వెలగపూడి రామకృష్ణబాబు,గొలగాని పోలారావు, ముగడ వాసు సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి వెలగపూడి కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తూర్పు సోషల్ మీడియా కన్వీనర్ పొన్నాడ విష్ణువర్ధన్, తదితరులు ఉన్నారు. కాగా నియోజకవర్గంలో ఏ వార్డుకు వెళ్లినా మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని వెలగపూడి సతీమణి సుజన అన్నారు. ఆమె చినవాల్తేరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వెలగపూడిని నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో వెలగపూడి కుటుంబ సభ్యులు పద్మజ, సీత, మాధురి, శ్రీలక్ష్మి, సబిత, సరోజ, రాధిక సుమ, పీతల అఖిల్ పాల్గొన్నారు.



చినవాల్తేరులో టీడీపీ శ్రేణులతో సుజన

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

భీమునిపట్నం, మే 7 : పట్టణంలోని డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఐదు బూత్‌లలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ మంగళవారం ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ చేపట్టారు. పోలీసులు, రెవెన్యూ మండల పరిషత్, తదితర పోలింగ్ సిబ్బంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ నియోజకవర్గ నోడల్ అధికారిగా ఆనందపురం తహసీల్దార్ హేమంత్‌కుమార్ వ్యవహరించారు.మొత్తం 1174 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా 396 మంది మాత్రమే ఓటువేశారు. అలాగే 85 ఏళ్ల దాటిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులకు నూతనంగా ప్రవేశపెట్టిన హోమ్ ఓటింగ్‌లో 509 మందికి 162 మంది ఓటు వేశారు.

ఎంవీపీ కాలనీ : తూర్పు నియోజకవర్గం పరిధిలో 198 మంది హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా 98 ఓట్లు పోలయ్యాయి. ఆరు బృందాలుగా ఎన్నికల సిబ్బంది ఈవీఎం మెషీన్లు తీసుకుని ఓటర్ల వద్దకు వెళ్లారు.

పద్మనాభం : మండలంలోని 45 పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహించిన హోం పోలింగ్‌లో 42 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. 111 మంది దరఖాస్తు చేసుకోగా 42 మంది మాత్రమే ఓటు వేశారు. పద్మనాభం, మద్ది, కృష్ణాపురంలో అధికారులు ఇళ్ల వద్దకు వెళ్లి ఓటు వేయించారు.

ఈదురుగాలులతో భారీ వర్షం

భీమునిపట్నం, మే 7 : పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు రెండున్నర గంటల పాటు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. బీచ్‌రోడ్‌లోని రామాద్రి కాలనీ వద్ద రహదారిపై నీరు ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆరిలోవ : ఆరిలోవ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. గాలులు ఎక్కువగా వీయడంతో పలుమార్లు సరఫరా నిలిపివేశారు. హనుమంతవాక జంక్షన్‌లో కండక్టర్లు పాడవ్వడంతో ఈ సమస్య తలెత్తింది.

యువకుడు అదృశ్యంపై ఫిర్యాదు

భీమునిపట్నం, మే 7 : జీవీఎంసీ 4వ వార్డు జేవీ అగ్రహారం గ్రామానికి చెందిన పెయింటర్ చుక్క అప్పలనాయుడు (35) ఈనెల 5 నుంచి కనిపించడం లేదని ఆయన భార్య భవాని పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. రెండు రోజులుగా ఆయన ఇంటికి రాకపోవడంతో బంధువులు, స్నేహితులను వాకబు చేసినా జాడ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కరోనా సమయంలో ఎన్-95 మాస్క్‌లు ఇవ్వలేదన్నందుకు దళిత డాక్టర్ సుధాకర్‌కు రాష్ట్ర ప్రభుత్వం వేధింపులు

నడిరోడ్డుపై కొట్టి, స్టేషన్‌లో నిర్బంధం

ప్రశ్నించడమే పాపమా!?



నడి రోడ్డులో డాక్టర్ సుధాకర్ మెడపై లాఠీలు పెట్టి హింసిస్తున్న పోలీసులు (ఫైల్ ఫొటో)

- మతిస్థిమితం లేనట్టు చిత్రీకరించి మానసిక వైద్యశాలకు తరలించారు
- ఏడాది తిరగకుండానే గుండెపోటుతో మృతి
- మూడేళ్లవుతున్నా అందని న్యాయం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వైసీపీ పాలనలో ఎస్సీలకు చేదు అనుభవాలు అనేకం. ప్రభుత్వ లోపాలను ప్రశ్నిస్తే వేధించి వెంటాడడం పాలకులకు అలవాటుగా మారింది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో డాక్టర్ సుధాకర్ కేసు కూడా అలాంటిదే. ఇది దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఘటన అయినా ఆ కుటుంబానికి ఇప్పటివరకూ న్యాయం జరగకపోవడం గమనార్హం. గౌరవప్రదమైన డాక్టర్ వృత్తిలో ఉన్న వ్యక్తిని నేషనల్ హైవేపై దుస్తులు లేకుండా నిలబెట్టి పోలీసులు లాఠీలతో కొట్టారు. మతి స్థిమితం లేని వ్యక్తిగా ముద్రవేసి మానసిక వైద్యశాలలో పడేశారు. కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించడంతో ఆయనకు ఊరట లభించింది. ఆ తరువాత కూడా ఉద్యోగంలోకి తిరిగి తీసుకోకపోవడంతో మానసిక వేదనకు గురైన ఆయన ఏడాది తిరగకుండానే గుండెపోటుతో మరణించారు. మూడేళ్లు అవుతున్నా ఇంకా ఆ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం అందలేదు. ఆయన ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్లే ఇలా చేశారని మిత్రులు వాపోతున్నారు.

ఇదీ కేసు నేపథ్యం

డాక్టర్ కె.సుధాకర్ (52) నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో అనస్థీషియన్‌గా పనిచేసేవారు. కరోనా సమయం (2020 ఏప్రిల్ 6వ తేదీ)లో ఆయన గ్లౌజులు, ఎన్-95 మాస్క్‌ కావాలని ఆస్పత్రిలో ఫార్మసిస్ట్‌ని అడిగారు. స్టాకు లేదని చెప్పడంతో డాక్టర్ అదే విషయాన్ని స్థానిక మీడియాకు తెలిపారు. రోగులకు చికిత్స చేసే వైద్యులకు కరోనా సమయంలో కనీసం మాస్క్‌లు కూడా ఇవ్వకపోవడంపై ప్రశ్నించారు. ఇది సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. సాధారణంగా అయితే వెంటనే అన్ని ఆస్పత్రులకు అవసరమైన గ్లౌజులు, మాస్క్‌లు సరఫరా చేయాలి. కానీ ఇక్కడ వైసీపీ పాలకులు రివర్స్‌లో వెళ్లారు. ప్రభుత్వంపై ఆరోపణలు చేసినందుకు డాక్టర్ సుధాకర్‌ను ఏప్రిల్ ఎనిమిదో తేదీన సస్పెండ్ చేశారు. దాంతో ఆయన ఇది అన్యాయమని గొంతెత్తారు. తాను ఏ తప్పు చేయకున్నా సస్పెండ్ చేశారంటూ వాపోయారు. మాస్క్‌లు అడగడం నేరమా?...అని ప్రశ్నించారు. ప్రభుత్వ తీరుపై విమర్శలు వెల్లువెత్తడంతో డాక్టర్ సుధాకర్‌పై వైసీపీ పెద్దలు వ్యక్తిగతంగా కక్ష కట్టారు. విశాఖపట్నంలో నివాసం ఉండే ఆయన కదలికలపై నిఘా పెట్టారు. మరుసటి నెల మే 12వ తేదీన ఆయన కారులో పోర్టు ఆస్పత్రి నుంచి తాటిచెట్లపాలెం వైపు వెళుతుండగా మఫ్టీలో ఉన్న పోలీసులు జాతీయ రహదారిపై అక్కయ్యపాలెం వద్ద అడ్డగించారు. ఆయన కారు తాళాలు తీసుకున్నారు. ఆయన ప్రతిఘటించడంతో చొక్కా విప్పేసి, పెడరెక్కలు వెనక్కి విరిచి పట్టుకొని లాఠీలతో కొట్టారు. తన కారులో రూ.10 లక్షల నగదు, ఏటీఎం కార్డులు ఉన్నాయని, వాటిని పోలీసులు తీసుకొని ఇవ్వడం లేదని డాక్టర్ ఆరోపించారు. దీనికి సంబంధించిన వీడియో, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నడిరోడ్డుపై న్యూసెన్స్ చేస్తున్నారని ఆరోపించి నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బంధువులు, మీడియా వెంటపడడంతో అక్కడ నుంచి రాత్రికి రాత్రి కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ సరైన వైద్య పరీక్షలు నిర్వహించకుండానే మద్యం మత్తులో ఉన్నారని, మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నారని, ఆయన 'ఎక్యూట్ ట్రాన్సియంట్ సైకోసిస్'తో బాధపడుతున్నారని పేర్కొంటూ నగరంలోని మానసిక వైద్యశాలకు తరలించారు.

సంబంధం లేని చికిత్స

మానసిక వైద్యశాలకు తరలించడంతో డాక్టర్ సుధాకర్ కుంగిపోయారు. సంబంధం లేని మందులు తనకు ఇస్తున్నారని ఆరోపించారు. ఆ మందుల వల్ల తనకు దద్దుర్లు వచ్చాయని, కళ్లు సరిగ్గా కనిపించడం లేదని, తల తిప్పుతున్నట్టుగా ఉందని, వెంటనే తనను వేరే ఆస్పత్రికి మార్చాలంటూ సూపరింటెండెంట్‌కు లేఖ రాశారు. పైగా ఆస్పత్రిలో తనకు చికిత్స చేస్తున్న డాక్టర్ అధికార పార్టీకి చెందిన వ్యక్తి అంటూ ఆయన ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఎదుర్కొంటున్న కేసుల్లో ఏ-7గా ఉన్న వ్యక్తికి సదరు డాక్టర్ స్వయానా సోదరుడని, తనకు ప్రాణ హాని ఉందని, ప్రభుత్వ మానసిక వైద్యశాల నుంచి తరలించాలని వేడుకున్నారు. ఆయన లేఖ బయటకు రావడం, మీడియాలో వార్తా కథనాలు రావడంతో హైకోర్టు దీనిని సుమోటో కేసుగా స్వీకరించింది. డాక్టర్ సుధాకర్‌పై దాడి, తదుపరి పరిణామాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ కేసును సీబీఐ చేపట్టింది. వీటన్నింటి నేపథ్యంలో డాక్టర్ సుధాకర్‌ను ఇంటికి పంపించారు. అయితే ప్రభుత్వం ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేయలేదు. ఆ కాలంలో సగం జీతం ఇవ్వాల్సి ఉండగా అది కూడా విడుదల చేయలేదు. ఆర్థిక కష్టాలు ఎక్కువయ్యాయి. తిరిగి తనను విధుల్లోకి తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉన్నానని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఎవరూ కనికరించలేదు.

ఉద్యోగం పోయి, చేతిలో డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయన 2021 మే 22న గుండెపోటుతో చనిపోయారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. డాక్టర్ సుధాకర్ తల్లి వద్దనే సీతమ్మధారలో అంతా కలిసి ఉంటున్నారు. తన కుమారుడికి జరిగిన అన్యాయంపై తల్లి కావేరిబాయి మాత్రమే పలుమార్లు మీడియా ముందుకు వచ్చి ఆవేదన వ్యక్తంచేశారు. భార్య, పిల్లలు మాత్రం భయపడి నోరు విప్పలేదు. జీవనాధారమైన ఆయన చనిపోయి మూడేళ్లు కావస్తున్నా ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం రాలేదని బంధువులు ఆరోపిస్తున్నారు. దీనిపై డాక్టర్ కుటుంబాన్ని సంప్రతించగా, మాట్లాడేందుకు నిరాకరించారు. తాము అన్ని విధాలుగా నష్టపోయామని, ఏమి చెబుతామంటూ నిరాకరించారు.

ఓటరు మాట

వృద్ధులకు సౌకర్యాలు కల్పించాలి



సీనియర్ సిటిజన్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా వారి ఇంటి నుంచి పోలింగ్ బూత్‌వరకు రవాణా సౌకర్యం కల్పించాలి. చాలా మంది షుగర్, బీపీ, ఇతర అనారోగ్య సమస్యలతో పోలింగ్ బూత్‌కు వెళ్లి క్యూలైన్‌లో గంటల సేపు నిలిచి ఓటువేయలేరు. వారికి పూర్తి భద్రత కలిగిన రవాణాతో పాటు వెంటనే ఓటువేసే అవకాశం కల్పించాలి. దీనివల్ల ఓటింగ్ శాతం పెరుగుతుంది. ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి.

- డీవీఆర్ఎస్ శర్మ, పెందుర్తి

రాజకీయ వ్యాపారులు వద్దు



రాజకీయాలను వ్యాపారాలుగా మార్చుకునే నేతలకు ఎట్టి పరిస్థితిలో ఓటు వేయవద్దు. పార్టీ టికెట్లు కొనుగోలు, తాయిలాలు, ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెట్టి గెలిచిన తరువాత రాష్ట్రాన్ని దోచుకుంటారు. సేవాభావంతో వచ్చిన వారిని గెలిపించుకుందాం. ఎన్నికలు దగ్గరపడిన తరుణంలో ఓటర్లు అభ్యర్థుల గుణగణాలు పరిశీలించి ఓటు వేయాలి.

- పెయ్యిల సిద్ధార్థ, మల్కాపురం

మహిళలూ ఆలోచించండి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి. ప్రతి జిల్లా కేంద్రంలో మహిళా యూనివర్సిటీని నెలకొల్పాలి. అత్యాచారాలు, వేధింపులు నియంత్రించాలి. ఆ దిశగా హామీ ఇచ్చే నేతలకే మహిళలంతా ఓటు వేయాలి. ప్రభుత్వాలు కూడా ఆ దిశగా కృషి చేయాలి. మహిళా విద్యార్థులంతా ఇదే విధంగా ఆలోచించాలి.

- వేద వర్ష, గాజువాక

ఓటు వేయడం బాధ్యత



ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. 60, 70 శాతం ఓట్లతో కచ్చితమైన తీర్పురాదు. 90శాతానికి పైగా పోలింగ్ నమోదు కావాలి. ఓటర్లు చైతన్యం కావాలి. తనకు నచ్చిన పార్టీ, అభ్యర్థికి ఓటు వేసి తీర్పును వెల్లడించాలి. ప్రజాస్వామ్యవాదులు ముందుకు వచ్చి ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించాలి.

- సూర్యప్రకాశరావు, మధురవాడ

పారిశ్రామిక ప్రగతి అవసరం



రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి అవసరం. భారీ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటుచేయాలి. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు, రాష్ట్రం ఆదాయం పెరుగుతాయి. పారిశ్రామిక ప్రగతిని కాంక్షించే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి. ఈ రంగం పట్ల అవగాహన, చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులకు ఓటు వేస్తే దేశానికి మేలు జరుగుతుంది.

- ములకలపల్లి పెంటయ్య, పెదగంట్యాడ

మీరూ పంపించండి

ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుం టున్నారు?, ఏం చేయాలని కోరుకుంటున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని 'ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫొటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 9848212243

అత్యధిక, అత్యల్ప మెజారిటీలు



ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అభ్యర్థులు రంగంలోకి దిగుతారు. కొంత మంది తమ ప్రత్యర్థులపై భారీ మెజారిటీతో విజయం సాధిస్తుంటారు. మరికొంతమంది స్వల్ప తేడాతో బయటపడతారు. కొన్ని నియోజకవర్గాల్లో పోటీ నువ్వా-నేనా అన్నట్టు సాగుతుంది. ఓట్ల లెక్కింపులో చివరి రౌండ్ వరకూ గెలుపు, ఓటములు దోబూచులాడుతుంటాయి. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో అత్యధిక, అత్యల్ప మెజారిటీతో గెలుపొందినవారి వివరాలు చూద్దాం...

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు సంబంధించి 1983 ఎన్నికల్లో విశాఖపట్నం-2 నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఇ.వాసుదేవరావు తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి పల్లా సింహాచలంపై 47,916 ఓట్ల మెజారిటీతో గెలుపొం దారు. అదే ఇప్పటివరకూ రికార్డు. మళ్లీ గత ఎన్నికల్లో విశాఖ తూర్పు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వెలగపూడి రామకృష్ణబాబు వైసీపీ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌పై 47,883 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు.

అత్యల్ప మెజారిటీ విషయానికి వస్తే 1985 ఎన్నికల్లో పాడేరు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కొట్టగుళ్లి చిట్టినాయుడు...కాంగ్రెస్ పార్టీకి చెందిన మత్స్యరాస బాలరాజుపై కేవలం 113 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.



ఇ.వాసుదేవరావు

1983 ఎన్నికల్లో విశాఖపట్నం-2 నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి, కాంగ్రెస్ అభ్యర్థి పల్లా సింహాచలంపై 47,916 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.



వెలగపూడి రామకృష్ణబాబు

2014 ఎన్నికల్లో విశాఖ తూర్పు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి వైసీపీ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌పై 47,883 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

విజయనగరం జిల్లా 1978లో ఏర్పాటైంది. అప్పటివరకూ ఆ ప్రాంతం విశాఖపట్నం జిల్లాలో అంతర్భాగంగా ఉండేది. స్వాతంత్ర్యానంతరం 1952లో మొదటి ఎన్నికలు జరిగాయి. నాటి నుంచి 2019 ఎన్నికల వరకూ ఉమ్మడి జిల్లాలో అత్యధిక, అత్యల్ప మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యేల వివరాలు....

- 1952 ఎన్నికల్లో విజయనగరం నియోజకవర్గం నుంచి సోషలిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పీవీజీ రాజు, ప్రత్యర్థి జి.అప్పలస్వామిపై 36,460 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలిచారు. ఇక భీమునిపట్నం నియోజకవర్గం నుంచి కె.సూర్యనారాయణ 889 ఓట్ల అతి స్వల్ప తేడాతో జేకేవీ రావుపై గెలిచారు.
- 1955లో గజపతినగరం నుంచి కుసుమ గజపతిరాజు (ప్రజా సోషలిస్టు పార్టీ)...జి.తిప్పేస్వామి (కాంగ్రెస్)పై 33,608 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. అనకాపల్లి నియోజకవర్గం నుంచి భీశెట్టి అప్పారావు (కృషికార్ లోక్‌పార్టీ)...కె.గోవిందరావు (సీపీఐ)పై 680 ఓట్ల తేడాతో గెలిచారు.



బండారు సత్యనారాయణమూర్తి

1994 ఎన్నికల్లో పరవాడ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థిని ఈటి విజయలక్ష్మిపై 41,636 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

- 1962లో విజయనగరం నుంచి భాట్టం శ్రీరామమూర్తి (కాంగ్రెస్)...వి.రామారావు(బీజేఎస్)పై 30,649 ఓట్ల ఆధిక్యంతో గెలవగా, బొద్దాం నుంచి అల్లు దశావతారం (కాంగ్రెస్) జీబీ అప్పారావు (స్వతంత్ర పార్టీ)పై కేవలం 214 ఓట్ల తేడాతో గెలిచారు.
- 1967లో మాడుగుల నుంచి రమాకుమారిదేవి (కాంగ్రెస్)...ఎస్.భూమిరెడ్డి (ఇండి)పై 20,231 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందగా, విశాఖ-2 నుంచి పోతిన సన్యాసిరావు (సీపీఎం) పీఎంనాయుడు (కాంగ్రెస్)పై 1,078 ఓట్ల తేడాతో విజయం సాధించారు.
- 1972లో విజయనగరం నుంచి అప్పసాని అప్పన్నదొర (కాంగ్రెస్)...భారతీయ జనసంఘ్ అభ్యర్థి ఎ.ప్రకాశరావుపై 24,902 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. విశాఖ-2 నుంచి పోతిన సన్యాసిరావు (ఇండిపెండెంట్)...ద్రోణంరాజు సత్యనారాయణ (ఇండిపెండెంట్)పై 1,492 ఓట్ల తేడాతో గెలిచారు.
- 1978లో విజయనగరం నుంచి పి.అశోకగజపతిరాజు (జనత)...అప్పలస్వామి (కాంగ్రెస్)పై 26,090 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. మాడుగుల నుంచి కురచా రామునాయుడు(ఇండిపెండెంట్)...బి.ఆదినారాయణ(కాంగెస్-ఐ)పై 410 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అదే ఏడాది విజయనగరం జిల్లా ఏర్పడింది.
- 1983లో విశాఖ-2 నుంచి ఇ.వాసుదేవరావు (టీడీపీ), పల్లా సింహాచలం (కాంగ్రెస్)పై 47,916 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలిచారు. జిల్లాలో ఇంతవరకూ అదే అత్యధిక మెజారిటీ. నర్సీపట్నం నుంచి అయ్యన్నపాత్రుడు (టీడీపీ)...రాజాసాగిరామచంద్రరాజు (కాంగ్రెస్)పై 992 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.
- 1985లో పరవాడ నుంచి పైలా అప్పలనాయుడు (టీడీపీ)...కేఎస్‌పి రామయ్యనాయుడు(కాంగ్రెస్)పై 33,226 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. పాడేరు నుంచి కొట్టగుళ్లి చిట్టినాయుడు (టీడీపీ)...మత్స్యరాస బాలరాజు (కాంగ్రెస్)పై 113 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో గెలిచారు. జిల్లా ఎన్నికల చరిత్రలో ఇప్పటివరకు ఇదే అత్యల్ప మెజారిటీ.
- 1989లో భీమునిపట్నం నుంచి ఆర్ఎస్‌డీపీ అప్పలనరసింహరాజు (టీడీపీ)...కేవీవీ సూర్యనారాయణరాజు (కాంగ్రెస్)పై 31,814 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. చింతపల్లి నుంచి పి.బాలరాజు (కాంగ్రెస్)...కొర్రు మల్లయ్య (సీపీఐ)పై 1,999 ఓట్ల మెజారిటీతో గెలిచారు.
- 1994లో పరవాడ నుంచి బండారు సత్యనారాయణమూర్తి (టీడీపీ)...ఈటి విజయలక్ష్మి (కాంగ్రెస్)పై 41,636 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. అనకాపల్లి నుంచి దాడి వీరభద్రరావు (టీడీపీ)...దంతులూరి దిలీప్‌కుమార్ (ఇండిపెండెంట్)పై 1,611 ఓట్ల తేడాతో గెలిచారు.
- 1999లో విశాఖ-2 నుంచి పిన్నింటి వరలక్ష్మి (టీడీపీ)...వై.మరియదాస్ (కాంగ్రెస్)పై 30,637 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. అనకాపల్లి నుంచి దాడి వీరభద్రరావు (టీడీపీ)...కొణతాల రామకృష్ణ(కాంగ్రెస్)పై 3,711 ఓట్ల తేడాతో గెలిచారు.
- 2004లో విశాఖ-2 నుంచి ఎస్.రంగరాజు (కాంగ్రెస్), పల్లా సింహాచలం (టీడీపీ)పై 46,075 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. భీమునిపట్నం నుంచి కర్రి సీతారామ్ (కాంగ్రెస్)...అప్పలనరసింహరాజు (టీడీపీ)పై 233 ఓట్ల తేడాతో గెలిచారు.
- 2009 ఎన్నికల్లో గాజువాక నుంచి ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసిన చింతలపూడి వెంకట్రామయ్య 17,907 ఓట్ల ఆధిక్యంతో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి తిప్పల నాగిరెడ్డిపై గెలుపొందారు. విశాఖ దక్షిణం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాసరావు 341 ఓట్ల తేడాతో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థి కోలా గురువులుపై గెలిచారు.
- 2014 ఎన్నికల్లో విశాఖ తూర్పు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వెలగపూడి రామకృష్ణబాబు 47,883 ఓట్ల మెజారిటీతో వైసీపీ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌పై విజయం సాధించారు. చోడవరం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కేఎస్ఎన్ఎస్ రాజు 917 ఓట్ల తేడాతో వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీపై గెలుపొందారు.
- 2019 ఎన్నికల్లో పాడేరు నుంచి వైసీపీ అభ్యర్థినిగా పోటీ చేసిన కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తన ప్రత్యర్థి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గిడ్డి ఈశ్వరిపై 40,930 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. విశాఖ ఉత్తరం నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన గంటా శ్రీనివాసరావు...వైసీపీ అభ్యర్థి కేకే రాజుపై 1,870 ఓట్లతో విజయం సాధించారు.



ఎస్.రంగరాజు

2004లో విశాఖ-2 నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి పల్లా సింహాచలంపై 46,075 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.



కొట్టగుళ్లి చిట్టినాయుడు

1985లో పాడేరు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి మత్స్యరాస బాలరాజుపై 113 ఓట్ల అతి స్వల్ప తేడాతో గెలిచారు.

● చోడవరం

ఎన్నికల వేళ ఉపాధి మేళా



- ప్రచారానికి వెళితే రోజుకూ రూ.300 నుంచి రూ.500
- మధ్యాహ్నం, రాత్రి భోజనం

ఎన్నికలు వేళ ప్రచారం పర్వం... రెక్కాడితేగానీ డొక్కాడని పేదలకు కడుపు నింపుతోంది. కండువా కప్పుకొని నేతలను అనుసరిస్తూ రోజంతా తిరిగితే గ్రామీణ ప్రాంతంలో రోజుకు రూ.300 నుంచి 500 వరకూ ఇస్తున్నారు. కూలీతోపాటు మధ్యాహ్నం, రాత్రి భోజనం కూడా ఏర్పాటుచేస్తున్నారు. రాత్రికి క్వార్టర్ మందుకు డబ్బులు ఇస్తున్నారని కూలీలు పేర్కొటున్నారు. ఎన్నికల వేళ తమ చేతిలో డబ్బులు కనడుతున్నాయని, కడుపునిండా తినగలుగుతున్నామని సంబరపడుతున్నారు. అదే కూలీ పనికి వెళితే రోజంతా కష్టం చేయాల్సివస్తుందని, దీంతో ఒళ్లంతా హూనమైపోతుందని ఇక్కడ మాత్రం అయితే కండువా కప్పుకోవడం లేదంటే జెండా పట్టుకోవడమేనని అంటున్నారు.

వ్యవసాయానికి కూలీలు, షాపులో వర్కర్లు కరువు

గ్రామీణ ప్రాంతాల్లో పలువురు వ్యవసాయ కూలీలు, పట్టణ ప్రాంతాల్లో దుకాణాల్లో పనిచేసే వర్కర్లు పార్టీల ప్రచారానికి వెళుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాలతో వ్యవసాయానికి కూలీలు కరువవుతున్న పరిస్థితి. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో వర్కర్లు దుకాణాలకు రావడం మానేశారని పలువురు యజమానులు పేర్కొంటున్నారు. దుకాణాల్లో పని, సీనియారిటీని బట్టి నెలకు 4,000 నుంచి రూ.10 వేలు వరకు ఇస్తున్నారని, అదే ఎన్నికల ప్రచారానికి వెళితే రోజుకు రూ.500 ఇవ్వడంతోపాటు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం పెడుతున్నారని వర్కర్లు చెబుతున్నారు. దీంతో తమ యాజమానుల దగ్గర అనుమతి తీసుకొని మరి గత కొన్ని రోజులుగా తాము ప్రచారానికి వెలుతున్నామని కొంతమంది పేర్కొంటున్నారు. దుకాణాల్లో నెల జీతం కంటే రెండింతలు ఎక్కువ ఆదాయం వస్తుందంటున్నారు.

● కోటవురట్ల

మీకు తెలుసా!?

కరపత్రాలతోనే ప్రచారం!



1937 నాటి బ్రిటిష్ హయాంలో ఎన్నికల ప్రచార కరపత్రం

ఈ కరపత్రాన్ని చూశారా... 1937లో మద్రాసు శాసన నిర్మాణ సభకు ఎన్నికలు నిర్వహించే సమయంలో విజయనగరం మహారాజా పూసపాటి అలకనారాయణ గజపతిరాజు తరపున ఇనాందారులు కట్టోజు పెద్ద గంగరాజు, జి.వీర్రాజునాయుడు ముద్రించిన ప్రచార పత్రమిది. సంస్థానాధీశుడు శాసన సభకు పోటీ చేస్తున్నందున అందరూ ఓటువేసి గెలిపించుకోవాలని అభ్యర్థించడంతో పాటు, ఆయన గుణగణాలను ప్రస్తుతిస్తూ ప్రచురించారు. అంతేకాకుండా రెండు స్థానాలకు జరుగుతున్న ఎన్నికలకు సంబంధించి రెండు ఓట్లను నీలిరంగులో ఉన్న పెట్టెలో వేయాలని ఇందులో సూచించారు. అప్పట్లో ప్రచార హోరు ఉండేది కాదు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను ఓటర్లకు అందించేవారు. వారు దానిని చదువుకుని ఓటు వేసేవారు. కరపత్రాలు ముద్రించడానికి కూడా డబ్బులు లేని అభ్యర్థులు నోటి మాట ద్వారా ప్రచారం చేసేవారు. బ్రిటిష్ హయాంలో శాసన నిర్మాణ సభలకు పలు దఫాలు ఎన్నికలు నిర్వహించినప్పటికీ, తమకు అనుకూలమైన అభ్యర్థులను వారే ఎంపిక చేసేవారు. అప్పట్లో విజయనగరం విశాఖ జిల్లాలోనే ఉండేది.

● భీమునిపట్నం రూరల్

ప్రచార సిత్రం



ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని జీవీఎంసీ 29వ వార్డులో ఇలా మిషన్ కుట్టారు.